

కుప్పంలో సీఎం చంద్రబాబుతో చిత్తూరు జిల్లా ఇంచార్జ్ మంత్రి మండిపల్లి


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మంగళవారం 07 జనవరి 2025


## నేటి నుంచి అన్నమాచార్య యూనివర్సిటీలో రజతోత్సవ వేడుకలు

### ఆరువేల మంది విద్యార్థులతో డ్రగ్స్ కు వ్యతిరేకంగా రేపు ర్యాలీ

### 9న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ రాక

**రాజంపేట అర్బన్, జనవరి 6 ప్రభాతవార్త**

అన్నమాచార్య యూనివర్సిటీ రజతోత్సవ వేడుకలు నేడు ప్రారంభం కానున్నాయి. మూడు రోజులపాటు జరిగే కార్యక్రమాల్లో భాగంగా ముగింపు వేడుకల్లో బిజెపి సీనియర్ నేత, హర్యానా గవర్నర్ దత్తాత్రేయ 9 తేదీన రానున్నారు. అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటయి 25 సంవత్సరాలు కావస్తోంది. ఈ విద్యా సంవత్సరంలోనే యూనివర్సిటీగా మారింది. నేడు మొదటి రోజు జరిగే వేడుకల్లో రాజ్యసభ సభ్యులు మేడ రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొననున్నారు. 8న రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్, డి ఆర్ డి ఓ మాజీ చైర్మన్ జి, సతీష్ రెడ్డి రానున్నారు. ఉదయం 6000 మంది అన్నమాచార్య యూనివర్సిటీ విద్యార్థులతో డ్రగ్స్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున విద్యార్థులుర్యాలీ నిర్వహించనున్నారు. అలాగే ముగింపు వేడుకల్లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ దత్తాత్రేయ, ప్రముఖ హాస్యనటుడు బ్రహ్మానందం, సినీ హీరో అబ్బవరం కిరణ్ రానున్నారు. ఈ మేరకు ఏర్పాట్లను అన్నమాచార్య యూనివర్సిటీ వ్యవస్థాపకులు, ఛాన్స్ లర్ చొప్పా గంగిరెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొని పర్యవేక్షించాలని ఆదేశించారు.

# ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

**రాయచోటి, జనవరి 06 ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్ ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్



స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు.

### కోడి పందెములు నిర్వహించుట

# పాల్గొనుట చట్టరీత్యా నేరం

### జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్



**కడప జనవరి, 6: ప్రభాతవార్తః**

కోడి పందెములు నిర్వహించుట పాల్గొనుట చట్టరీత్యా నేరం అని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ అన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలోని సభా భవనంలో ప్రజా వినుతుల పరిష్కార వేదిక నందు కోడి పందెములు నిర్వహించుట పాల్గొనుట చట్టరీత్యా నేరం అనే గోడపత్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ మాట్లాడుతూ కోడి పందెములు నిర్వహించుట పాల్గొనుట చట్టరీత్యా నేరం మని జీవ జంతు సంరక్షణ చట్టం సెక్షన్ 34/1960 మరియు సెక్షన్ 10/1974 ప్రకారం కోడి పందెములు నిర్వహించుట చట్టరీత్యా నేరం అన్నారు. అందులో పాల్గొన్నవారు గాని, ప్రోత్సహించిన వారు గాని ఏ స్థలములో నిర్వహిస్తారో వారికి కూడా వర్తిస్తుందన్నారు. కోడి పందెములు నిర్వహించినచో 144 సి ఆర్ పి సి ప్రకారం శిక్షార్హులని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ శారదమ్మ, వ్యవసాయ శాఖ జెడి నాగేశ్వరరావు, జిల్లా పరిషత్తు సీఈవో ఓబులమ్మ, సంవర్ధక శాఖ అధికారులు వెంకట రమణయ్య, లీలా స్వర్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# గడువులోగా ఈక్రాప్ బుకింగ్ పూర్తి చేయాలి



**కొండాపురం, జనవరి 6, ప్రభాతవార్త :**

వ్యవసాయ సిబ్బంది గడువులోగా ఈక్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని కొండాపురం మండల వ్యవసాయాధికారి ఎ.వి.రామాంజుల రెడ్డి అన్నారు. సోమవారం కొండాపురం రైతు సేవ కేంద్రం 2 నందు మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల ఇన్చార్జిలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాదికారి మాట్లాడుతూ: ఈకేవైసి ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలన్నారు. మండలంలో రభి సీజన్ కు సంబంధించి పంటలు సాగు చేసినటువంటి రైతులు ప్రతి రైతు తప్పనిసరిగా తమ రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా ఈ పంట యాప్ నందు తమ పేర్లను నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ పంట ఆధారంగా రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్, ప్రభుత్వం ద్వారా ధాన్యం కొనుగోలు, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ వంటి పథకాలు వర్తిస్తాయని అన్నారు. అలాగే ప్రతి రైతు సేవ కేంద్రం నందు రైతులకు అవసరమగు ఎరువులను కొరత లేకుండా చూడాలని అన్నారు. పిఎం కిసాన్ కు సంబంధించి 5 వెరిఫికేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. అలాగే పంటకోత ప్రయోగాలకు సంబంధించి ఫారం1 త్వరగా సెలెక్ట్ చేసి సిపిఓ కార్యాలయానికి పంపాలని అన్నారు. ఈ కార్యక్రమం నందు కొండాపురం మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

### జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ దృష్టికి

# నిత్యపూజకోన సమస్యలు



**సిద్దవటం, జనవరి 6, ప్రభాతవార్త:**

సిద్దవటం మండలంలోని లంకమల్ల అభయారణ్యంలో వెలసిన శ్రీనిత్య పూజకోన 15 వందల సంవత్సరంలో కలిగిన ఆలయం. ఎండోమెంట్ పరిధిలో ఉందని ఆలయానికి ప్రతి సంవత్సరం 25లక్షలు పైచిలుకు భక్తులు కానుకలు ఇస్తున్నా ఏమాత్రం జరగలేదని భక్తులకకు మౌలిక వసతులు సమకూర్చడంలో ఎండోమెంట్ విఫలమైందని అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ఎండోమెంట్ శాఖ ఫిబ్రవరి 26న జరిగే మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే శివ భక్తుల వాహనాలు మార్గమధ్యలో ఆపకుండా తగు నిర్ణయం తీసుకోవాలని గతంలో జరిగిన లోపాలను గుర్తించుకొని భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సోమవారం ప్రజా సమస్యల వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్‌కు ట్రస్ట్ సభ్యులు వెంకట కృష్ణయ్య, ఉపేంద్ర, రామ్మూర్తి తదితరులు సమర్పించారు.

## ఈ నెల 7వ తేదీన జిల్లాకు కేంద్ర కరువు బృందం రాక

### 8న క్షేత్రస్థాయిలో కరువు బృందం పరిశీలన

### కరువు బృందం పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పటిష్టంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి జనవరి 6ప్రభాత వార్త**

ఈనెల 7, 8 తేదీలలో జిల్లాలో కేంద్ర కరువు బృందం పర్యటించనున్నందున అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో జిల్లాలో కేంద్ర కరువు బృందం పర్యటన సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర కరువు పరిశీలన బృందం ఈనెల 7న బెంగళూరు నుంచి బయలుదేరి మదనపల్లి డివిజన్ హార్స్లీ హిల్స్ చేరుకొని బస చేస్తారన్నారు. 8న ఉదయం 9 గంటలకు హార్స్లీ హిల్స్ నుంచి బయలుదేరి మధ్యాహ్నం ఒంటిగంట వరకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తారని పేర్కొన్నారు. అదేరోజు మధ్యాహ్నం 2:30 గంటలకు జిల్లా నుంచి తిరిగి బెంగళూరు బయల్దేరి వెళ్తారని తెలిపారు. కేంద్ర కరువు బృందంలో మొత్తం నలుగురు సభ్యులు ఉంటారని ఇందులో కేంద్ర డిఏ అండ్ ఎఫ్ డబ్ల్యూ శాఖ, విధానాలు మరియు సమన్వయం జాయింట్ సెక్రటరీ మిస్సెస్ పేరినీ దేవి ఆధ్వర్యంలో ముగ్గురు సభ్యుల బృందం జిల్లాల పర్యటిస్తుందని తెలిపారు. 2024 ఖరీఫ్ సీజన్ జూన్ నుండి సెప్టెంబర్ వరకు జిల్లాలో ఏర్పడిన కరువు పరిస్థితులను వారు పరిశీలించడం జరుగుతుందన్నారు. అప్పటి పరిస్థితులను కళ్ళకు కట్టే విధంగా ఛాయ చిత్ర ప్రదర్శన ఏర్పాటుచేసి కరువు బృందానికి వివరించాలన్నారు. అలాగే క్షేత్రస్థాయిలో కూడా వాస్తవ పరిస్థితులు వారికి అవగాహన కలిగేలా అధికారులు వివరించాలన్నారు. ఎందుకు సంబంధించిన స్పష్టమైన నివేదికల రూపొందించాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు, ఇన్చార్జి సిపిఓ వెంకట పెద్దయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌జిఎస్ అర్జీల పరిష్కారానికి చర్యలు



**మదనపల్లె, జనవరి 6 ప్రభాతవార్త :**

ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ప్రజలు విన్నవించే పిఆర్‌జిఎస్ అర్జీల పరిష్కారానికి సత్వరం చర్యలు తీసుకోవడం జరుగుతుందని సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ తెలిపారు. సోమవారం సబ్‌కలెక్టరేట్‌లో జరిగిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ ప్రజల నుంచి వివిధ సమస్యలను అర్జీ రూపంలో స్వీకరించారు. ప్రధానంగా భూసమస్యలు, రోడ్లు, సంక్షేమ పథకాల గురించి డివిజన్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన ప్రజలు సమస్యలను విన్నవించారు. అనంతరం సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు విన్నవించిన సమస్యలను విచారించి ఆయాశాఖల ద్వారా గడువులోపు పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. ఆధారాలతో కూడిన ప్రజాసమస్యలను ప్రజలు విన్నవించాలన్నారు. ప్రతి సోమవారం సబ్‌కలెక్టరేట్‌లో జరిగే ప్రజా ఫిర్యాదుల విభాగాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల స్థాయిలో కూడా ప్రజలు సమస్యలను ఆయా తహశీల్దార్ల వద్ద సోమవారం జరిగే ప్రజాఫిర్యాదుల విభాగంలో విన్నవించుకోవచ్చునన్నారు.

### రెవెన్యూ సదస్సులను

# సద్వినియోగం చేసుకోండి

### మంగళవారం 19 గ్రామాలలో జరుగనున్న రెవెన్యూ సదస్సులు

### డిఆర్వో విశ్వేశ్వర నాయుడు

**కడప, జనవరి 06: ప్రభాతవార్త:**

భూ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం జిల్లాలో 19 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బద్వేల్ రెవెన్యూ డివిజన్ లోని కలసపాడు మండలం పెండ్లిమర్రి, శీతిరేవి మండలం అక్కెంగుండ్ల, పోరుమామిల్ల మండలం రౌతుపల్లి, పులివెందుల రెవిన్యూ డివిజన్ లోని చక్రాయపేట మండలం మారెళ్ళమడక, సింహాద్రిపురం మండలం దేవతపురం, పులివెందుల మండలం వెంకటాంపల్లె (1120002), జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ లోని రాజుపాలెం మండలం పొట్టిపాడు, ప్రొద్దుటూరు మండలం ప్రొద్దుటూరు అర్బన్, మైలవరం మండలం వేపరాల - 1102023, పెద్దముడియం మండలం కొండసుంకేసుల, కొండాపురం మండలం రేగడిపల్లి, జమ్మలమడుగు మండలం ధర్మాపురం (1116014), ముద్దనూరు మండలం కె.కొత్తపల్లి, దువ్వూరు మండలం గుడిపాడు, చాపాడు మండలం అనంతపురం 1114017, కడప రెవెన్యూ డివిజన్ లోని పెండ్లి మర్రి మండలం ఎగువపల్లె, సి.కె దిన్నె మండలం చెర్లోపల్లె, కమలాపురం మండలం సి. గోపులాపురం, చెన్నూరు మండలం రాచినాయనపల్లి.. వెరసి మొత్తము 19 గ్రామాలలో మంగళవారం రెవెన్యూ సదస్సులు జరుగనున్నాయని డిఆర్వో ఆ ప్రకటనలో తెలిపారు.




వ్యవసాయ పొలాల్లో పొగమంచు ఆవహించిన దశ్యం

## కమ్మేసిన పొగ మంచు

**పీలేరు, జనవరి 07 ప్రభాతవార్తః**

భారతదేశంలో శీతాకాలం డిసెంబరు నుంచి మార్చి చివరకు ఉంటుంది. ఈకాలంలో వాతావరణంలో అనేక మార్పులు చోటుచేసుకుంటుంటాయి. దట్టమైన పొగమంచు కప్పేయడం, మేఘాలు ఆవహించడం, వంటి మార్పులు చోటుచేసుకుంటుంటాయి. జనవరి మాసం ప్రారంభం నుంచి క్రమం తప్పకుండా చోటుచేసుకుంటున్న మార్పులు కారణంగా దట్టమైన పొగమంచు వ్యాపిస్తోంది. ఆదివారం పీలేరు పరిసర ప్రాంతంలో దట్టమైన పొగమంచు కమ్మేసింది. దీంతో ప్రధాన రహదారులు వెంట వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఉదయం 9గంటల వరకు దట్టమైన పొగమంచు కప్పివేసినట్లు ఉండటంతో రహదారులు వెంట ఎదురుగా వచ్చే వాహనాలు సైతం కనపడని పరిస్థితి నెలకొంది. మంచుకాలంలో వాహన రాకపోకలు సాగించేటప్పుడు కనీస జాగ్రత్తలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు.



పీలేరు-కడపమార్గంలో కప్పేసిన మంచు పొర

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

**కడప, జనవరి,6 : ప్రభాతవార్త :**

ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో ప్రజల నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి నే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి, జడ్పి సీఈవో ఓబులమ్మ పిజిఆర్ఎస్ దరకాస్తులపై ఆయా జిల్లా అధికారులతో సమీక్షించారు. .ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని చాపాడు మండలం చిన్న గురువలూరు గ్రామానికి కు చెందిన జాంబరప్ గురయ్య ఎఫ్ పి షాపు ను తనిఖీ చేసి 6ఏ కేసు నమోదు చేయడం జరిగిందిని తిరిగి చౌక దుకాణం ఇవ్వవలసిందిగా మనవి చేస్తూ అభ్యర్తించారు. సిద్దవటం మండల ఖాజీపల్లి గరమానికి చెందిన దుంపల పవన్ కుమార్ రెడ్డి గ్రామంలోని స్మశానవాటికకు ప్రజలు వెళ్లేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే దారి కల్పించి సిసి రోడ్డు ను పి ఐ యు నిధుల నుండి నిర్మాణం చేయాలని అభ్యర్తించారు. .రాజుపాలెం మండలం కొర్రపాడు గ్రామానికి చెందిన డి. రవీంద్ర గ్రామమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు వ్యవసాయ, 2 గడ్డివాములు పడి కాలిపోయినవని ప్రభుత్వం నుండి నష్ట పరిహారం మంజూరు చేసి ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర్ నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, జిల్లా వ్యవసాయశాఖాధికారి నాగేశ్వరరావు, ఎస్డీసిలు వెంకటపతి, శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## తిరుమలకు 16 వ మహాపాదయాత్ర



సుండుపల్లి, జనవరి06,ప్రభాతవార్త:

మండల కేంద్రం శివాలయం నుండి సోమవారం తిరుమలకు 16వ మహా పాదయాత్రగా బయలుదేరారు. గోవింద మాలదారులు ముడుపులను కట్టు కొని సుండుపల్లి వీధులలో ఊరేగింపుగా మేళతాళాలతోటి బయలుదేరి వెళ్లారు. మహిళలు అందరూ గోవింద నామస్మరణలతో గోవింద మాలదారులను సాగ నంపారు. ఈ పాదయాత్ర పింఛ ఎర్ర వారి పల్లి క్రాస్ భాకరాపేట శ్రీనివాస మంగాపురం మీదుగా తిరుమలకు చేరుకుంటారు.

## డైరెక్టర్‌గా వల్లిగట్ల వెంకట్రమణ బాధ్యతలు స్వీకరణ

వాల్మీకిపురం, జనవరి 06 ప్రభాతవార్త ః



రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన తెదేపా సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ వల్లిగట్ల వెంకట్రమణ బెజవాడ గొల్లపూడి ప్రాంతం బీసీ భవన్ లో సోమవారం ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు చేప ట్టారు. అనంతరం వల్లిగట్ల వెంకట్రమణ మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్ర కురబ కార్పొరేషన్ చైర్మెన్గా దేవంద్ర ప్పతో పాటు మరో 15 మంది డైరెక్టర్లుగా తాము ప్ర మాణం స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో రాష్ట్రంలోని కురబలకు న్యాయం జరిగేలా కష్టపడి పనిచేస్తామన్నారు. తమకు ఈ పదవులు రావడానికి కృషి చేసిన సీఎం చంద్రబాబునాయుడికి, స్థానిక ఎ మ్మెల్యే నల్లారి కిషోర్కుమార్రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## టెన్త్ విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్



రాజంపేట అర్బన్, జనవరి 6 ప్రభాతవార్త

స్థానిక మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సోమవారం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) సబ్జెక్టు నిపుణులతో తయారు చేసిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ ను గీతాంజలి విద్యాసంస్థల అధినేత యస్.వి రమ ణ అందజేశారు. రాజంపేట. పుల్లంపేట. పెనగలూరు. నందలూరు,చిట్వేల్ మండలాల అన్ని ఉన్నత పాఠశాలలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ టి యు స్టడీ మెటీరియల్ చూశానని, వి ద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందనే ఉద్దేశంతో ఉచితంగా అంద జేశానని అందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ పా ఠశాలలో చదివే విద్యార్థులకు తోడ్పాటు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నాయకులు టి.లక్ష్మీనారాయణ, ఎస్ టి యు రాష్ట్ర అ సోసియేట్ ప్రెసిడెంట్ వై. సుబ్రహ్మణ్యం రాజు, కన్వీనర్ నరసింహ, ఐదు మండలాల ఎస్టియు నాయకులు పాల్గొన్నారు.

## శ్రీవారినగర్‌కు రోడ్లు, కాలువలు నిర్మించండి



మదనపల్లె, జనవరి 6 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని అనపగుట్టవద్ద ఉన్న శ్రీవారినగర్‌లో మురుగునీటి కాలువలు, రోడ్లు నిర్మించాలని ఆ ప్రాంత వాసులు సోమవారం మున్సిపల్ డి ఈ శ్రావణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీవారినగర్‌కు చెందిన ప్రజలు మాట్లాడుతూ అనపగుట్ట నుంచి శ్రీ అభయ లక్ష్మిన రసింహస్వామి ఆలయం వరకు ప్రధాన రోడ్డు, అదేవిధంగా శ్రీవారినగర్‌లో సిసిరోడ్లు, మురుగునీటి కాలువలు నిర్మించాలని కోరారు. గోవర్ధనగిరిలో ఉన్న శ్రీక్రిష్ణ ఆలయంకు వెళ్ళే మార్గంలో కూడా సిసిరోడ్లు వేయాలని విన్నవించడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో ప్రధాన ఆలయాలు ఉండడం వల్ల భక్తులు వచ్చేందుకు రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంతేకాకుం డా శ్రీవారినగర్‌లో కొన్నేళ్ళుగా రోడ్లు, కాలువలు లేక మురుగునీరు వీధుల్లో ప్రవహిస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మున్సిపాలిటి పరిధిలో ఉన్న ఈ ప్రాంతంలో అధికారులు స్పందించి తక్షణం రోడ్లు, కాలువ లు నిర్మించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, డ్యా న్స్ రెడ్డప్ప, మల్లికార్జుననాయుడు, తిరుమల క్రిష్ణ, చంద్రశేఖర్‌రెడ్డి, విజయ్‌కు మార్, ప్రసాద్, శ్రీకంఠరెడ్డి, సిద్దారెడ్డి, వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

## జోరుగా చెరుకు గడల అమ్మకాలు



మదనపల్లె, జనవరి 6 ప్రభాతవార్త :

తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి నుండి మదనపల్లెకు హైబ్రీడ్ రకానికి చెందిన చెరుకును ఇక్కడి వ్యాపారులు అక్కడికి వెళ్ళి తీసుకొచ్చి అమ్ముతున్నారు. ఏపు గా పెరిగిఉన్న నలుపురంగులో ఉన్న ఈ చెరుకును మదనపల్లె పట్టణంలో వ్యా పారులు విరివిగా అమ్ముతున్నారు. ఒకొక్క చెరుకు గడను రూ.60నుంచి 80ల వరకు అమ్ముతున్నారు. వారపుసంత, ప్రధాన కూడలి, కాలనీల్లో తోపుడుబం డ్లపై ఉంచుకొని అమ్ముతున్నారు. ఏపుగా ఉన్నచెరుకుగడిని తినేందుకు వీలుగా కొడవలితో పిప్పిని జువిరి కొనుగోలుదారులకు అందజేస్తున్నారు. వీటిని కొనే ం దుకు పట్టణ ప్రజలు ఎగపడుతున్నారు. ఈచెరుకు రుచిగా కూడా ఉంటుంది. చిన్నపిల్లలు ఎక్కువగా తినేందుకు ఇష్టపడుతున్నారు. నాటిరకం చెరుకులు సాగుచేయడం తక్కువ కావడంతో హైబ్రీడ్ రకం చెరుకే ఎక్కువగా అమ్మకాలు జరుపుతున్నారు.

## ఓంశక్తి మాలతో మేల్‌మత్తూర్‌కు బయలుదేరిన భక్తులు

రామసముద్రం, జనవరి 6 ప్రభాతవార్త :

మండలంలోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయితీ మట్లవారిపల్లె గ్రామానికి చెందిన ఓంశక్తి మాలధరించిన భక్తులు మేలుమత్తూరుకు ఇరుముడి కట్టుకొని దీక్ష భూని బయలు దేరారు. భక్తి శ్రద్దలతో నియమ నిబంధనలు పాటించి సో మవారం గురుస్వామి ఓంశక్తి స్వాములకు ఇరుముడి కట్టి సుమారు 22మంది మేల్‌మత్తూరుకు అమ్మవారి దర్శనం కోసం బయలుదేరారు. గురుశక్తి ఓంశక్తి దీక్ష చేపట్టిన భక్తులు తదితరులు మేల్‌మత్తూరుకు తరలివెళ్ళారు.



## పక్కాగృహాలు పూర్తి చేయకుంటే రద్దు చేస్తాం..?



కురబలకోట, జనవరి 6 ప్రభాతవార్త :

హౌసింగ్ లేవుట్లలో పక్కాగృహాలు మంజూరు అయిన లబ్దిదారులు సకా లంలో నిర్మాణాలు పూర్తి చేయకపోతే రద్దు చేస్తామని కురబలకోట ఎంపిడిఓ గంగయ్య, హౌసింగ్ డిఈ వెంకటరెడ్డిలు హెచ్చరించారు. సోమవారం కుర బలకోట గ్రామ సచివాలయంలో హౌసింగ్ లబ్దిదారులకు అవగాహన సదస్సు లు నిర్వహించారు. లబ్దిదారులు ఆర్థికస్థోమత లేకుంటే వెలుగు సమాఖ్య ద్వా రా మహిళలకు రుణాలు మంజూరు చేయిస్తామని తెలిపారు. లేవుట్ల వద్ద విద్యుత్, నీటిసౌకర్యం కల్పించామని పునాదులు మాత్రమే నిర్మించుకొని వదిలి వేశారని వారు మండిపడ్డారు. ఫిబ్రవరి నెలాఖరులోపు నిర్మాణాలు పూర్తి చేయ కుంటే వారికి నోటీసులు జారి చేసి ప్రభుత్వానికి రద్దుకు సిఫారసు చేస్తామని వారు హెచ్చరించారు. కొందరు లబ్దిదారులు బిల్లులు మంజూరు కాలేదని అధి కారుల దృష్టికి తెచ్చారు. ఈ సదస్సులో శేషగిరికుమార్, వెలుగు ఏపిఎం శ్రీని వాసులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మిట్స్ విద్యార్థులు ఈసిఎస్ స్కాలర్‌షిప్‌లు



కురబలకోట, జనవరి 6 ప్రభాతవార్త :

మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎంసిఏ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఎంసిఏ వి ద్యార్థులకు పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సుల కోసం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు పరివర్ధ న్‌యొక్క ఈసిఎస్ఎస్ ప్రోగ్రామ్ మెరిట్ కంనీడ్ బేసిడ్ స్కాలర్‌షిప్‌లను వారికి అందజేసినట్లు ఆయన తెలిపారు. దీప్తి, గిరి, సహిత, సంధ్యారాణిలకు ఒకొక్క రికి రూ.35వేలు చొప్పున మెరిట్‌ను పరిగణలోకి తీసుకొని వారికి అందజేసిన ట్లు ఆయన తెలిపారు. విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ఎన్.విజయభాస్క ర్‌చౌదరి, ఈడి కీర్తి నాదేళ్ళ, ప్రిన్సిపాల్, వేల్ఫేర్ ఆఫీసర్ మౌళాలి అభినందిం చారు.

## డ్రోన్ టెక్నాలజీపై అవగాహన సదస్సు

కురబలకోట, జనవరి 6 ప్రభాతవార్త :



విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం డ్రోన్ టెక్నాలజీ అవకాశాలు, సవాళ్ళపై అవగాహ న సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ కాలేజ్ రీసర్చ్ అండ్ డెవలప్‌మెంటు విభాగం డీన్ డాక్టర్ వెంకటరమణారెడ్డి, అసోసి యేట్ డీన్ డాక్టర్ హేమకుమార్‌లు మాట్లాడుతూ సాదారణంగా వాడే డ్రోన్‌లు మ్యాప్స్, ల్యాబ్స్‌గా ఉన్నాయని తెలిపారు. సుదూరు ప్రాంతాలకు వాడే డ్రోన్ లు ఆల్‌మేల్, లేన్‌ను వీటి టెక్నాలజీని విద్యుత్ మరియు వ్యవసాయరంగంలో ఎక్కువుగా ఉపయోగిస్తున్నారని తెలిపారు. ఇంజనీరింగ్ విద్యార్థులు అభివృద్ధి, బాధ్యత వారిపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. విద్యార్థులు నూతన నైపు ణ్యాలతో డ్రోన్‌లను తయారు చేయాలని కోరారు.

## నేడు అంగళ్ళులో రెవెన్యూ సదస్సు

కురబలకోట, జనవరి 6 ప్రభాతవార్త :

కురబలకోట మండలం అంగళ్ళు గ్రామ రైతు సేవా కేంద్రంలో మంగళవారం రెవెన్యూ సదస్సును నిర్వహిస్తున్నట్లు మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ బాలసుబ్ర మణ్యం తెలిపారు. అంగళ్ళు గ్రామ పరిధిలోని రైతులు భూసమస్యలపై వినతి పత్రాలు సమర్పించవచ్చునని ఆయన తెలిపారు.

## సెమిష్టర్ ఫలితాల్లో విశ్వం డిగ్రీ విద్యార్థులు ప్రతిభ



కురబలకోట, జనవరి 6 ప్రభాతవార్త :

ఎస్‌వి యూనివర్శిటి రెండవ సెమిస్టర్ ఫలితాల్లో విశ్వం విద్యార్థులు ప్రతిభ కనపరిచారని కళాశాల ప్రిన్సిపాల్ సి.రఘునాథ్‌రెడ్డి తెలిపారు. శ్రీ వెంకటేశ్వర్ యూనివర్శిటి ఆదివారం విడుదల చేసిన రెండవ సెమిస్టర్ ఫలితాల్లో విశ్వం డిగ్రీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ఆయన తెలిపారు. బిఎస్‌సిలో స్నేహలత94శాతం, బికాంలో తేజ 92శాతం, బిఎస్‌సి బయోటెక్‌లో అబూబ క్కర్ 99శాతం, బిబిఏలో నాగభవానిప్రసాద్ 90శాతం, బిఎస్‌సి బాటనీలో ఆషియా 89శాతం, బిసిఏ చందు 89శాతం, బిఎస్‌సి కెమిస్ట్రీ ప్రివిగ్నేశ్వరీ, బిసిఏ మమత 87శాతం, బిఎస్‌సి కంప్యూటర్‌లో 86శాతం ఫలితాలు సాధిం చారు. వారిని ఛైర్మెన్ ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందిం చారు.

## ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం విజయవంతం

కలికిరి, జనవరి 6, ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు కలికిరి తహసీల్దార్ కార్యాల యంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం విజయవంతమైంది. సోమవారం తహసీల్దార్ మహేశ్వరీభాయ్ తమ కార్యాల యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీల్లోని గ్రామాల నుంచి పలు సమస్యలపై రైతులు, ప్రజలు సమస్యలను అర్జీల ద్వారా తహసీల్దార్‌కు విన్నవించారు. తహసీల్దార్ వెంటనే స్పందించి పలువురు రైతులకు సర్టిఫికెట్లు అందజేశారు. మరికొన్ని సమస్యలను తమ రెవెన్యూ సిబ్బంది ద్వారా గ్రామాలలో పర్యటించి సమస్య లు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ నవీన్, వీఆ ర్వోలు తదితరులు పాల్గొన్నారు.

### నేడే కలికిరిలో రెవెన్యూ సదస్సు

కలికిరి పంచాయతీలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహిసఉ్తన్నట్లు తహసీల్దార్ మహేశ్వరీభాయ్ తెలిపారు. ఈ సదస్సులో రెవెన్యూ సమస్యలపై రైతుల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించి వాటిని ఆన్‌లైన్ చేయించి సమస్యను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ సదస్సులు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ తెలిపారు.



## లారీ ఢీకొని భవనకార్మికుడు మృతి

మదనపల్లెక్రైం, జనవరి 6 ప్రభాతవార్త :

లారీ ఢీకొని భవనకార్మికుడు మృతి చెందిన సంఘటన మొలకలచెరువులో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. శ్రీనివాసు లు (53) భవనకార్మికుడుగా పనిచేస్తున్నాడు. ఇతను ఆదివారం రాత్రి మొలకల చెరువు బస్టాండ్ కూడలిలో పడుకుని వుండగా, లారీ ఢీకొంది. ఈ ప్రమాదం లో శ్రీనివాసులు దుర్మరణం చెందాడు. మొలకలచెరువు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇద్దరు భక్తులు మృతి

రామసముద్రం, జనవరి 6 ప్రభాతవార్త :



తిరుమల శ్రీవారి దర్శనం కోసం గో విందమాల వేసి కాలినడకన తిరు మలకు వెలుతున్న ఇద్దరు మహిళలు తిరుపతి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మండ లంలోని మాలేనత్తం గ్రామ పంచా యితీ శింగంవారిపల్లె గ్రామానికి చెంది న లక్ష్మమ్మ, చింపరపల్లె గ్రామానికి చెందిన పెద్దరెడ్డమ్మ మరికొంతమందితో కలిసి గోవిందమాల ధరించి తిరుమలకు పాదయాత్రగా వెలుతుండగా సోమ వారం వేకువజామున తిరుపతి సమీపంలో శ్రీనివాసమంగాపురం వద్ద 108 వాహనం భక్తులపైకి దూసుకెళ్ళగా లక్ష్మమ్మ పెద్దరెడ్డమ్మలు అక్కడిక్కడే మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఇందులో గాయపడిన తులశమ్మ పరిస్తితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, మాలేనత్తం టిడిపి నాయకులు రూపేష్‌రెడ్డి విషయం తెలు సుకొన్న వెంటనే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. దేవుని దర్శనం కోసం వెలుతూ ప్రాణాలు కోల్పోయిన వారికుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. రెండు గ్రామాల్లోనూ విషాదచాయలు అలుముకొన్నాయి.

## రెవెన్యూ సదస్సులో ఇచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించండి



కమలాపురం, జనవరి 6, ప్రభాతవార్త:

రెవెన్యూ సదస్సులలో ఇచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించాలని లేకుంటే అర్జీదారుల నుంచి మనపై తీవ్ర వ్యతిరేకత వస్తోందని కడప ఆర్డీవో జాన్ ఎర్వి న్ అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శివ రామిరెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయ న మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎక్కువగా రీ సర్వే జరిగింది కాబట్టి ఇప్పటి వరకు ఎక్కువ అర్జీలు వచ్చాయన్నారు. అప్పటి అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఫలితాన్ని ప్రజలు అనుభవించాల్సి వచ్చిందన్నారు. అటువంటి పరిస్థితి రానీ యకుండా మీరు క్షేత్ర స్థాయికెళ్లి సమస్యలను పరిష్కరిస్తే మీకు మంచి పేరు వస్తుందన్నారు. ఏదైనా నిబంధనల ప్రకారం చేయలేనిదైతే ఎందుకు చేలేదో కారణాలు వారికి చెప్పాలన్నారు. జిల్లాలోనే ఎక్కువగా 1188 అర్జీలు వచ్చా యని అనుకున్న సమయంలోపు వాటికి పరిష్కారం తప్పనిసరిగా చూపాల్సిన బాధ్యత మీపై ఉందని తెలిపారు. రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## పెన్షన్ల తనిఖీ



పీలేరు, జనవరి 06 ప్రభాతవార్తః

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను సోమవారం తనిఖీచేపట్టారు. పీలేరు ఇన్‌చార్జి ఎంపీడీఓ లతీఫ్‌ఖాన్ ఆధ్వర్యంలో కడప రిమ్స్ వైద్య కళాశాల ప్రొఫెసర్లు మ నోహర్, ఆనంద్‌లు సమక్షంలో రూ.15వేలు పెన్షన్ పొందుతున్న లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి విచారణ చేపట్టారు. లబ్దిదారుల అంగవైకల్యం ఏస్థాయిలో ఉందో పరిశీలించారు. ఈసందర్భంగా ఇన్‌చార్జి ఎంపీడీఓ మాట్లాడుతూ మొత్తం 76 మంది లబ్దిదారులు రూ.15 వేలు పెన్షన్ తీసుకుంటున్నారని వీరందరిని వారి వారి ఇళ్ల వద్దకు వెళ్లి విచారించి జిల్లా అధికారులకు నివేదిక పంపుతామని ఎం పీడీఓ అన్నారు. ఈకార్యక్రమంలో పీలేరు ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి చం ద్రశేఖర్, తలపుల పీహెచ్‌సీ వైద్యాధికారులు కార్తీక్, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

సిద్దవటం, జనవరి 6, ప్రభాతవార్త:



పెన్నా పరివాహ ప్రాంతాల్లో ఇసుక అక్రమంగా జిల్లా కేంద్రానికి తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్థానిక పో లీసులు అదుపులోకి తీసుకున్నారు. మండలం లోని బండి కనుమ రహదారి వద్ద ఆదివారం సా యంత్రం ఇన్‌ఛార్జి మండల ఎస్సై శివప్రసాద్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నామని ఏఎస్సై సుబ్బరామచంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మాట్లాడు తూ చలమారెడ్డి గ్రామానికి చెందిన చల్లా సుధాకర్ అనే వ్యక్తి ట్రాక్టర్‌తో ట క్కోలు గ్రామం పెన్నానదిలో ఇసుక రవాణా చేసుకొని కడపకు ఇసుక తరలి స్తుండగా వాహనాల తనిఖీల్లో భాగంగా ట్రాక్టరును అదుపులోకి తీసుకొని స్థాని క మండల తహసీల్దార్ మాధవీలతకు వాహనాన్ని అప్పజెప్పామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైటర్ కొండయ్య పాల్గొన్నారు.

## ప్రతిభావంతుల్ని ప్రోత్సహించడమే లక్ష్యం

వీరబల్లి, జనవరి06, ప్రభాత వార్త:




క్రికెట్ ఆటలో ప్రతిభావంతుల్ని వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా కడప లివిన్ డయోగ్నస్టిక్ ఎండి గాలివీటి వివేకానంద రెడ్డి పని చేస్తున్నారని విఆర్డియెస్ సురేంద్రారెడ్డి అన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు సుమారు పది లక్షలు వెచ్చించి సుందరమైన క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు చేశారని,గత రెండు ఏళ్లగా సంక్రాంతి పండుగ పురస్కరించుకొని గాలివీటి రామకృష్ణారెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారన్నారు .మండల స్థాయిలో క్రికెట్ పోటీలు నిర్వహించడమే కాకుండా పెద్ద మొత్తంలో విజేతలకు ప్రధమ బహుమతి రూ. 50,000లు ద్వితీయ బహుమతి రూ.30,000లు బహుమతి అందచేయడం సంతోషకరం అని తెలిపారు. గత మూడు రోజులుగా హోరాహోరిగా క్రికెట్ టోర్నమెంట్ జరుగుతోందని ఫైనల్ మ్యాచ్ సంక్రాంతి రోజు న విజేతలకు బహుమతులు అందచేస్తారని తెలిపారు.వివిధ వృత్తుల్లో పని చేసే వారి ప్రతిభను ప్రోత్సహించేందుకు వారిలో నూతన ఉత్సాహన్ని నింపేందుకు ఆట విడుపుగా టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఉద్యోగ రిత్యా పని ఒత్తిడికి గురుఅవుతున్న సందర్భంలో క్రీడలు మానసిక ఉల్లాసానికి ధోహదం చేస్తాయని తెలిపారు.కళాశాల గ్రౌండ్ మైదానం మరమ్మత్తులు చేపట్టిన వివేకానంద రెడ్డికి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అజంతుల్లా, రఘురామయ్య, భాస్కర్, లకు విరబల్లి క్రికెట్ క్లబ్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాసులు, మల్లికార్జున, భాస్కర్ లను అభినందించారు.

## జిల్లా అభివృద్ధి సలహా సంఘం సభ్యుడిగా హబీబ్ బాషకు మరో అవకాశం

పీలేరు జనవరి 06 ప్రభాతవార్త ః

జిల్లా అభివృద్ధి సమన్వయ సలహా సంఘం సభ్యుడిగా పీలేరు గ్రామ పంచాయతీ సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్ బాషకు మరోసారి అవకాశం లభించింది. కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలో నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాల ను ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది. కమిటీకి రాజంపేట ఎం పి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి అధ్యక్షుడిగా, జిల్లా కలెక్ట ర్ శ్రీధర్ చామకూరి కో కన్వీనరుగా, జిల్లాలోని శాసనస భ్యులు సభ్యులుగా ఉంటారు. హబీబ్ బాష మాట్లాడుతూ ఈ కమిటీలో తనకు మరోసారి అవకాశం కల్పించిన మా జీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని సోమవారం తిరు పతిలోని మాజీ మంత్రి నివాసంలో కలిసి ప్రత్యేక ధన్య వాదాలు తెలుపుకున్నారు. అలాగే ఎంపి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డిల కు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.



## బర్త్ సరిఫికెట్ ఇవ్వాలంటూ బాధితుల నిరసన

మదనపల్లెక్రైం, జనవరి 6 ప్రభాతవార్త :



108 వాహనంలో జన్మించిన తమ బిడ్డకు జనన ధృవీకరణ పత్రం ఇవ్వాలంటూ కు టుంబసభ్యులు ఆసుపత్రి వద్ద నిరసన వ్య క్తం చేశారు. నిమ్మనపల్లి మండలం రాచవేటి వారిపల్లిపంచాయితీ ఎగువమాచిరెడ్డిగారిపల్లికి చెందిన వరలక్ష్మికి ఈనెల 4వతేది ప్రసవనొ ప్పులు రావటంతో 108లో మదనపల్లెకు వస్తుండగా, మార్గమధ్యంలోనే కాన్పు అయిపోయింది. అనంతరం మదనపల్లె ఆసుపత్రిలో రెండు రోజుల పాటు చి కత్సలు తీసుకున్నారు. సోమవారం ఇంటికి వెళ్లే సమయంలో తమ బిడ్డకు జనన ధృవీకరణ పత్రం ఇవ్వాలని ఆసుపత్రి సిబ్బందిని కోరారు. అయితే నిబంధనల ప్రకారం 108లో ప్రసవించిన కారణంలో స్థానిక సచివాలయంలో ధృవీకరణ పత్రం తీసుకోవాల్సి వుందని సిబ్బంది తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట నిరసనకు దిగారు. 108లో ప్రసవించిన వారికి సచివాలయంలోనే ధృవీకరణ పత్రం తీసుకోవాల్సి వుందని పలువురు చెప్పటం తో బాధితులు నిరసన విరమించుకోని వెళ్లిపోయారు.

## లక్కీడిప్ ద్వారా డోర్ డెలివరీ విజేతల ఎంపిక



బద్వేల్ అర్బన్, జనవరి 6, ప్రభాతవార్త


డోర్ డెలివరీ మా సోత్సవంలో భాగంగా డోర్ డెలివరీ ద్వారా బుక్ చేసిన వినియోగదారులకు లక్కీ డ్రిప్ ద్వారా విజేతలను ఎంపిక చేసినట్లు డిపో మేనే జర్ పేర్కొన్నారు. సోమవారం సంజీవిని మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో బహుమతులు ఇవ్వడం జరుగుతుందని అలాగే ఈ సంక్రాంతి పం డుగను పురస్కరించుకొని ప్రజలు ఈ డోర్ డెలివరీ సౌకర్యాన్ని ఉపయోగించు కోవాలని ఆయన కోరారు. ఏపీఎస్ఆర్టీసీ కార్గో తలపెట్టిన ఈ కార్యక్రమంలో బద్వేల్ ప్రాంత ప్రజలు భాగస్వాములై ఈ అవకాశాన్ని సద్విని చూసుకోవాల న్నారు. డోర్ డెలివరీ సౌకర్యాన్ని రాష్ట్రంలో 80 ప్రాంతాలలో 19 1 24 నుండి 201 2025 తేదీ వరకు పది కిలోమీటర్ల లోపు 50 కేజీల వరకు వస్తు వులను చేరవేసుకోవచ్చని తెలియజేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకావాలన్నారు. అనంతరం ఇతను ప్రకటించారు ఇందులో భాగం గా మొదటి బహుమతి విజేత కెఎస్‌జె స్‌రావు, రెండవ బహుమతి విజేత ఈశ్వరమ్మ, మూడవ బహుమతి విజేత డాక్టర్ ప్రశాంత్ లు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీ నిరంజన్, ఎస్ టి ఐ నాయక్, ఎడిసిలు ఎస్ఎం భాష, సుందరయ్య వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ కాలంలో వ్యాధులను ఎదుర్కోవాలంటే !



కాలం మారుతున్న కొద్దీ వివిధ రకాల ఇన్ఫెక్షన్లు మన శరీరంలపై దాడి చేస్తుంటాయి. వాటిని సమర్థంగా ఎదుర్కోవాలంటే రోగనిరోధక వ్యవస్థను దృఢంగా ఉంచుకోవాలి. ఈ క్రమంలోనే ఆయా కాలాల్లో లభించే పండ్లు,కాయగూరలు తీసుకోవడంతో పాటు ఆహార నియమాల్లోనూ పలు మార్పులు-చేర్పులు చేసుకోవడం అవసరం అంటున్నారు పోషకాహార నిపుణులు. ఈ క్రమంలో ఈ చిటపట చినుకుల కాలంలో ఏయే పదార్థాలు తీసుకోవాలి. ఫలితంగా ఆరోగ్యానికి చేకూరే ప్రయోజనాలేంటి? తదితర విషయాల గురించి తెలుసుకుందాం..

**.రోగనిరోధక శక్తికి ఈ కాయగూరలు!........** వర్షాకాలంలో తీగ జాతికి చెందిన సొరకాయ, గుమ్మడి,కాకర, బీరకాయలతోపాటు క్యారట్, చిలగడదుంప, చేమదుంప.. వంటి దుంప జాతికి చెందిన కాయగూరల్ని ఆహారంగా తీసుకోవాలి. ఇవనీనన జీర్ణాశయలో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేయడంతో ఆపటు రోగనిరోధక శక్తిని పెంచడానికి తోడ్పడతాయి.



**గింజలు-చిరుధాన్యాలు...**


వర్షాకాలంలో రాగి జావ, రాగి రొట్టె, రాగులతో తయారుచేసుకునే అప్పడాలు కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. అలాగే సామలు, కొర్రలు..వంటి చిరుధాన్యాలు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది ఈ క్రమంలో వీటితో ఆయా ప్రాంతాల్లో లభించే సంప్రదాయ వంటకాల్ని తయారుచేసుకొని పెరుగు, బటర్‌తో ఆరగించచ్చు. ఇక అన్నం, జొన్నలు, గోధుమలను ఏ సీజన్‌లోనైనా తీసుకోవచ్చు.

**పప్పుల్లో పోషకాలెన్నో...**



కొంతమంది వర్షాకాలంలో మాంసం, చేపలు తినడానికి ఇష్టపడరు. ఈ క్రమంలో-ప్రొటీన్లు, విటమిన్లు, ఖనిజలతో నిండి ఉన్న పప్పు ధాన్యాలు వర్షాకాలంలో ఆరోగ్యానికి కావాల్సిన పోషకాలన్నీ అందిస్తాయి. ఇక వీటిలో మొలకెత్తినవి తీసుకుంటే మరీ మంచిది. పప్పులతో తయారు చేసుకునే వంటకాలు, పప్పులన్నీ కలిపి అప్పడాలు.. ఇలా ఎవరి ప్రాంతానికి తగినట్లుగా వారు సరికొత్త వంటకాలు తయారుచేసుకొని తీసుకోవచ్చు. ఇక ఈ సీజన్‌లో ఉలవలు, అలసందలు మరీ మంచివి. ఈ రెండు పప్పు ధాన్యాలు చర్మ ఆరోగ్యానికి, కేశ సంరక్షణకు తోడ్పడతాయి.

**వాడిన నూనె వద్దు ....** ఆహారం విషయంలోనూ ఒక్కో కాలానికి ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. ఈ క్రమంలో వేసవిలో మామిడి పండ్ల హవా కొనసాగితే.. వర్షాకాలంలో వేడివేడిగా బజ్జీలు, పకోడీలు లాంటివి తినాలనిపిస్తుంటుంది. అయితే ఈ క్రమంలో ఒకసారి ఉపయోగించిన నూనెను మళ్లీ ఇతర పదార్థాలు తయారీకి వాడకూడదు. మన తీసుకునే ఆహరంలో విటమిన్‘డి’ అత్యవసర కొవ్వులుండేలా చేసుకోవాలి. ఎందుకంటే అత్యవసర కొవ్వులురక్తంలో చక్కెర స్థాయుల్ని క్రమబద్ధీకరించడానికి తోడ్పడతాయి.



APSPDCL మైదుకూరు డివిజన్
33/11KV మాడపూరు సబ్ స్టేషన్
నందు మెయింటైనన్స్ చేయుట
కొరకు ఐటి (ఎలక్ట్రికల్) పాసైన
అభ్యర్థులు కావలెను ( స్థానికులకు
మాత్రమే). ITI ( ఎలక్ట్రికల్) పాసైన
అభ్యర్థులు ఈ క్రింద కాంట్రాక్టరుని
సంప్రదించగలరు.
P.నరసారెడ్డి
సెల్ : 9440691889



కుప్పంలో సీఎం చంద్రబాబును కలిసిన టీడీపీ నేత గాజుల

## ఒంటిమిట్ట చెరువుపైపులైన్‌కు మరమ్మత్తులు చేపట్టాలి

ఒంటిమిట్ట జనవరి 6 ప్రభాతవార్త:

ఒంటిమిట్ట చెరువు పైపులైన్ కు మరమ్మత్తులు చేపట్టాలని రాష్ట్ర కల్లు గీత కార్మికుల కార్పోరేషన్ మాజీ డైరక్టర్ మండల టిడిపి సీనీయర్‌నాయకుడు కొమరా వెంకటనరసయ్య కోరారు. సోమవారం ఆయన జిల్లా కలెక్టర్‌కు వినతి ప్రత్రం సమర్పించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. సోమశిల బ్యాక్‌వాటర్‌నుంచి ఒంటిమిట్ట చెరువుకు సాగునీరు ఆందించేందుకు ఆప్పటి టిడిపి ప్రభుత్వం 2014లో 34 కోట్లు మంజుర చేసిందని, 2015లో పనులు పూర్తి ఆయి చెరువకు నీటిని నింపారన్నారు. 2019లో వచ్చిన వైకాపా ప్రభుత్వం ఈ పథకం గురించి పట్టించుకోలేదన్నారు. ఒక టియంసి కల చెరువుకు నీరు ఆందంచడంతో ఆదికారులు, నాయకులు విఫలమాయ్యరన్నరు. కనీసం మొయింటెన్స్‌కు కూడా నిదులు మంజురు చేయలేదాన్నారు. దీంతో వైకాపా పాలనలో చెరుకు నీరు నింపలేకపోయారాన్నరు. దీంతో మండలంలో కరువు ఛాయలు ఆలుముకోన్నాయన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో కోదండరామస్వామి ఉత్సవాలు జరుగుతాయని, ఈ ఉత్సవాలలో బాగంగా నిర్వహించే స్వామి వారి కాల్యాణోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు రానున్నరన్నారు. చెరువుపైపులైన్ పనులు చేపట్టి మండల రైతులను ఆందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పాపూరు సుబ్రమణ్యం, రేవిళ్ళ బాలమునెయ్య, మామిళ్ళ రామకృష్ణయ్య తదితరులు పాల్గోన్నారు.

## రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోండి

అట్లూరు జనవరి 6 ప్రభాత వార్త :

మండలంలోని కొండూరు సచివాలయంలో ఈ నెల 8 వ తేదీన బుధవారం జరిగే రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని అట్లూరు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నందగోపాల్ రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఈ రెవెన్యూ సదస్సుకు మండల తాసిల్దార్ సుబ్బ లక్ష్మమ్మ, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరుగుతుందన్నారు. భూ సమస్యలను పరిష్కరించేందుకు చక్కని అవకాశమని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నందగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.

## వర్మీ తొట్లలో వానపాములు

పుల్లంపేట: జనవరి 6 ( ప్రభాతవార్త)



మండలంలోని పలు పంచాయతీలలో వర్మీ కంపోస్ట్ ఎరువుల తయారు చేయడంలో భాగంగా వర్మీ తోటలలో వానపాములను వదలడం జరిగిందని ఇన్చార్జ్ ఈవోపీఆర్డీ ముత్తయ్య ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి వారి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోనికి తీసుకురావడం జరుగుతుందన్నారు. అందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. సోమవారం మండలంలోని పుల్లంపేట గారాలమడుగు రెడ్డిపల్లి గ్రామపంచాయతీలో వర్మీ కంపోస్ట్ పెరుగు తయారు చేయడంలో భాగంగా వర్మీ తొట్లలో వానపాములను వదలడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు అప్లికేషన్లు పంపిణీ

అట్లూరు జనవరి 6 ప్రభాతవార్త :



నియోజకవర్గంలోని అట్లూరు మండలం కొండూరు గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం, ఇండ్లు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఏరియా సమితి ఆధ్వర్యంలో అప్లికేషన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఏరియా కార్యవర్గ సభ్యులు పివి రమణ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీ ఇంటి స్థలం ఇస్తాం, ఇల్లు కట్టిస్తాం. ఈ కారణం చేతనే సిపిఐ రాష్ట్ర సమితి ఆంధ్రప్రదేశ్లో ఉన్నటువంటి అన్ని మండల కేంద్రాలలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలు, నిరసన కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరిగింది అందులో భాగంగా అట్లూరు మండల పేద ప్రజలు నిలయంఅయినటువంటి అర్హులు ఈ నెల 10వ తేదీన జరగబోతున్న ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి వారు సిపిఐ అట్లూరు మండల నాయకులు బోవిల్ల గోపాల్ రెడ్డి, గోవిళ్ళ మురళి రెడ్డి, పల్లం నర్సా రెడ్డి, కృష్ణ, మల్లికార్జున్ రెడ్డి, సుబ్బమ్మ, కృష్ణమ్మ, సుబ్బయ్య, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వాల్మీకి బోయ సంక్షేమం, అభివృద్ధే తమ లక్ష్యం

ప్రొద్దుటూరు జనవరి 6 ప్రభాతవార్త



రాష్ట్రంలోని వాల్మీకి బోయ కుల బాంధవుల సంక్షేమానికి వారి అభివృద్ధికి కృషి చేయడమే తమ లక్ష్యమని రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు పేర్కొన్నారు. సోమవారం విజయవాడలోని బీసీ భవన్‌లో రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బుజ్జమ్మ ఆధ్వర్యంలో డైరెక్టర్ గా ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వాల్మీకి బోయ కార్పోరేషన్ డైరెక్టర్గా నిజమైన విశ్వాసం విధేయత చూపుతానని వారి అభివృద్ధికి కార్పొరేషన్ విధివిధానాలకు కర్తవ్యాలను శ్రద్ధతో అంతకరణ శుద్ధితో నిర్వహిస్తానని ప్రమాణం చేశారు.

## వైసీపీ జిల్లా కార్యదర్శిగా ఎన్వి రమణారెడ్డి

ప్రొద్దుటూరు జనవరి 6 ప్రభాతవార్త

మండలం కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని ఖాదరాబాద్ కు చెందిన ఎన్వి రమణారెడ్డి ని వైసిపి జిల్లా కార్యదర్శిగా నియమించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి జగన్ అభిమానిగా పార్టీ అభివృద్ధికి ఎన్వి రమణారెడ్డి ఎంతో కృషి చేశారు. పార్టీకి చేసి ఆయన సేవలను గుర్తించిన వైసీపీ అధిష్టానం జిల్లా కార్యదర్శిగా నియమించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా నియమించిన మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డికి, కడప ఎంపీ అవినాష్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నివాసంలో కలిసి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండలాధ్యక్షుడు శేఖర్ యాదవ్, ప్రొద్దుటూరు మండల వైసీపీ కన్వీనర్ మార్తల ఓబుల్ రెడ్డి, కొత్తపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ గురు స్వామి పాల్గొన్నారు.



## అసాంఘిక కార్యక్రమాలను అణచివేస్తామన్న హామీ ఏమైంది ఎమ్మెల్యే గారూ. . .

ప్రొద్దుటూరు జనవరి 6 ప్రభాతవార్త

అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపి అణచివేస్తానన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి హామీలు ఏమయ్యాయి అని, ఎన్నికలకు ముందు తమపై చేసిన విమర్శలు కేవలం అధికారం కోసమేనా అని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శుభప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరులో యదేచ్చగా జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి చర్యలు తీసుకోకపోవడం వెనక ఆంతర్యం ఏమిటని నిలదీశారు. గత ఎన్నికలకు రెండు సంవత్సరాల ముందు టిడిపి ఇన్చార్జ్ ప్రవీణ్ రెడ్డి ప్రొద్దుటూరులో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలలో తనకు సంబంధం ఉందని అసత్య ఆరోపణలు చేశారని, తిరిగి టిడిపి టికెట్ నంద్యాల వరదరాజు రెడ్డికి హరారు అయినప్పటి నుండి కేవలం అధికారం కోసం అదే అసత్య ఆరోపణలు తమపై చేసి ఎన్నికల్లో విజయం సాధించారన్నారు. ప్రొద్దుటూరులో నేటి పరిస్థితి ఎలా ఉంది అన్న దానిపై ప్రజలు గమనించాలని ఆయన కోరారు. మొట్టమొదటిసారిగా చౌటపల్లి గ్రామంలో వరదా అనుచరులు పేకాట మొదలు పెట్టలేదా అని ప్రశ్నించారు. పట్టణంలో మట్కా పరిడవిల్లుతోంది అనడానికి ఇటీవల పోలీసులు తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ పై కేసు నమోదు చేయడమే నిదర్శనం అన్నారు. ప్రతిరోజు పట్టణంలో మట్కా జూదంలో ఒక కోటి రూపాయలు చీకటి వ్యాపారులు దండుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే అక్రమ ఇసుక తరలించలేదా అని ప్రశ్నించారు. వరద పాలనలో పట్టణంలో గుట్కా విక్రయించడం లేదా అని ప్రశ్నించారు. వీటన్నిటిపై ఎమ్మెల్యే నంద్యాల వరదరాదం రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు సమాధానం చెప్పాలన్నారు.



నాడు అసత్య ఆరోపణలు చేసిన ప్రవీణ్ రెడ్డి నేడు ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. వీటిపై పోలీసు శాఖకు అవగాహన ఉంటుందని, అధికారులు వీటిపై ఉక్కు పాదం మోపక పోవడానికి రాజకీయ ఒత్తిల్లే కారణం కాదా అని నిలదీశారు. నిజంగా అణిచి వేయాలనుకుంటే పోలీసు శాఖకు తాను సమాచారం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. అక్రమ మద్యం ఇతర రాష్ట్రాల నుండి ఏరులై పారుతున్నా చర్యలు లేవని విమర్శించారు. గత ఎన్నికలకు ముందు అసాంఘిక కార్యకలాపాలపై తనకు సంబంధం లేకపోయినా టిడిపి చేసిన విమర్శలు తరంగం బాధించాయన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో అసాంఘిక కార్యకలాపాలపై చర్యలు తీసుకోకపోవడంలో ఎమ్మెల్యే భాగం ఉందని తాను భావించడం లేదన్నారు. తక్షణమే ప్రొద్దుటూరు పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలను అణచివేసే చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ కౌన్సిలర్లు వరికూటి ఓబుల్ రెడ్డి భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి నాగేంద్రారెడ్డి పాతకోట ముని వంశీధర్ రెడ్డి గరిషపాటి లక్ష్మీదేవి గుర్రం లావణ్య మన్నే సత్యం వైసిపి నాయకులు డీలర్ ఆంజనేయులు గజ్జల కళావతి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ యన్‌జివో వాల్ క్యాలెండర్ ఆవిష్కరణ



కడప కార్పొరేషన్, జనవరి06 ప్రభాత వార్త:

కడప సీటీ యూనిట్ ఆధ్వర్యంలో ఏపీ యన్జీవో సోమవారం కడపలో జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి డి. రవికుమార్ లు టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో సీటీ అధ్యక్షులు కె చిన్నయ్య, సీటీ కార్యదర్శి పి.సైలెశ్వేర్ రెడ్డి, కోశాధికారి నాగార్జున, సీటీ సహా అధ్యక్షులు శ్రీనివాసన్ ఉపాధ్యక్షులు, పద్మనాభం రాజగోపాల్ రెడ్డి, కృష్ణ కుమారి జాయింట్ సెక్రటరీ బాదుల్లా, ఎస్. వెంకట లక్ష్మి, మోహన్ రెడ్డి, ప్రభుఖర్, క్లాస్ పోర్ నాయకులు కాటమయ్య, జానకి, అరుణ, రాజు, హర్ష వర్ధన్, ఇరిగేషన్ యన్జివో నాయకులు ఎస్. చిన్నయ్య, శివయ్య పాల్గొన్నరు.

## ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన దగ్గుపాటి


కలకడ జనవరి 06 ప్రభాతవార్త :



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలో పర్యటనకు వచ్చారు. ఈ క్రమంలో అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం కలకడ మండలం బాటవారిపల్లెకు చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు, తెదేపా సీనియర్ నాయకులు దగ్గుపాటి వెంకటేశ్వరరావు కుప్పం నియోజకవర్గంలోని గుడిపల్లి మండలం ద్రావిడ యూనివర్సిటీ ఇందిరాగాంధీ స్టేడియం నుంచి హాజరు కావడంతో సీఎంకు పుష్ప గుచ్ఛ మిచ్చి స్వాగతం పలికినట్లు తెలిపారు. దగ్గుపాటిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు కనుగొన్నట్టు తెలిపారు.

## చింతపర్తి జడ్పీ హైస్కూల్‌కు రూ1.74 లక్షలు వితరణ

వాల్మీకిపురం జనవరి 06 తర్వాతవార్త :




మండలంలోని చింతపర్తి ఉన్నత పాఠశాలకు రూ. 1.74 లక్షలు విలువ చేసే ఫర్నిచర్, ఆటవస్తువులు, స్పీకర్లు, బీరువాలు తదితర వస్తువులను మదనపల్లె జోస్ లుకాస్ జ్యూవలరీ యాజమాన్యం సోమవారం పాఠశాల ప్రిన్సిపాల్ రెడ్డెప్పరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జ్యూవలరీ సంస్థ సిబ్బందిని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న వందలాది మంది విద్యార్థులకు ఈ ఫర్నిచర్తో పాటు ఆట వస్తువులు ఎంతగానో ఉపయోగ పడుతాయన్నారు. సంస్థ దాతృత్వానికి పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థసిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం



గాలివీడు, జనవరి 6(ప్రభాతవార్త):

యువతలో క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పేరంపల్లి క్రికెట్ పోటీలను వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. ఈ క్రీడలతో యువతకు మంచి భవిష్యత్తు కూడా ఉంటుందన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ.30 వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు, తృతీయ బహుమతి రూ.5 వేలు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటనారాయణరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు డా.రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసులురాజు, టీడీపీ నాయకులు గీదర ధర్మారెడ్డి, కసిరెడ్డి వెంకటశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి పథకాలను సద్వినియోగం చేసుకోండి


రైల్వేకోడూరు జనవరి 6 ప్రభాత వార్త:

రాష్ట్రంలోని గ్రామీణ ఉద్యోగ మహా విద్యాలయ కార్యాలయం నందు ఆంధ్ర ప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కేకే చౌదరి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు పీఎంఈ జిపి ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం ద్వారా మంజూరు అవుతున్న పథకాలను, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఖాది, గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కేకే చౌదరి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం మంగళగిరి కార్యాలయంలో ప్రత్యేక సంబంధిత అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో ఖాదీ గ్రామీణ పరిశ్రమలు అందరికీ అందుబాటులో ఉండే విధంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కేకే చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విజయరాఘవ నాయక్ రవి కుమార్, రమేష్ బాబు, వెంకటేశ్వరరావు, శ్రావణ్, గురవయ్య, మానసాలు తదితరులు పాల్గొన్నారు.



## 10 తేదీన ముక్కోటి ఏకాదశి వేడుకలు

పులివెందుల రూరల్, జనవరి 6, ప్రభాతవార్త :



పులివెందుల పట్టణంలో వెలసిన, మధ్య రంగంగా ప్రసిద్ధి చెందిన శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ఈనెల 10వ తేదీన ముక్కోటి ఏకాదశి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్‌రెడ్డి తెలిపారు. 10వ తేదీ తెల్లవారుజాము నుంచి స్వామి దర్శనం కొనసాగుతుందన్నారు. శాశ్వత రథోత్సవ ఉభయ దారులు, మహా కుంభాభిషేకం జరిపించిన మేడం వంశీయులు, దినేష్ మెడికల్ స్టోర్స్ అధినేత మేడం దినేష్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ రంగనాథ స్వామి, శ్రీదేవి, భూదేవిల కళ్యాణం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తారని వెల్లడించారు. సంక్రాంతి ఉత్సవాలను ఆలయంలో ఘనంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకున్నట్లు ఆలయ చైర్మన్ చింతకుంట సుదీకర్ రెడ్డి తెలిపారు. ఈనెల 13వ తేదీన శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయంలో శ్రీ గోదా మాత శ్రీరంగనాథ స్వాముల కల్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఈవో వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## 10 న గంగమ్మ దేవత జాతర వేలం పాట

లక్కిరెడ్డిపల్లె : జనవరి 06, ప్రభాతవార్త

మండలంలోని అనంతపురం గ్రామంలో వెలిసిన అనంతపురం గంగమ్మ దేవత దేవస్థానం నందు ఫిబ్రవరి 28 నుండి మార్చి 2 వరకు జరగబోవు గంగమ్మ జాతరకు సంబంధించి తలనీలాలు, కొబ్బరికాయలు, టోల్గేట్ లు, ప్రతి ఆదివారం ఏడాది పాటు ఆలయం ముందు కొబ్బరికాయలు, పూలదండలకు సంబంధించిన వేలం పాటను భక్తులు,గ్రామస్తుల సమక్షంలో 10 న బహిరంగ వేలం పాటను నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు కరపత్రాల ద్వారా తెలిపారు. ఈ వేలం పాట స్థానిక గంగమ్మ దేవత దేవస్థానం నందు నిర్వహిస్తామని వేలం పాటలో పాల్గొనే వారు ముందుగా రూ .50 వేలు డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొనవలెనని కరపత్రంలో తెలిపారు. ఈ వేలం పాట కార్యక్రమంలో ధర్మాదాయ దేవాదాయ శాఖ సిబ్బంది సమక్షంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున వేలంపాటలో పాల్గొన్న దలుచుకున్న వారు జనవరి 10న ఉదయం 10 గంటల లోపు గంగమ్మ దేవత ఆలయ ప్రాంగణంలో చేరుకోవాలని తెలిపారు.

## బ్రాహ్మణపల్లిలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం




పులివెందుల రూరల్, జనవరి 6, ప్రభాతవార్త :

పులివెందులలోని ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాలకు చెందిన నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు "జాతీయ సేవా పథకం" లో భాగంగా ఏడు రోజుల పాటు అనగా 04 జనవరి నుండి 10 జనవరి వరకు పులివెందుల పురపాలిక పరిధిలోని బ్రాహ్మణపల్లిలో ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. మూడవ రోజు సోమవారం గ్రామంలో "స్వచ్ఛ భారత్ కార్యక్రమం" నిర్వహించారు. అనంతరం "పండ్లు, కూరగాయల విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ ప్రదర్శన" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు స్వచ్ఛ భారత్ నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహవంతులైన గ్రామస్థులు, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, కళాశాల జాతియ సేవా పథకము కార్యక్రమ అధికారులు డాక్టర్. జయమ్మ మరియు డాక్టర్ నివేదిత, అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్. జాకిర్ బాషా, కె. సుబ్బారెడ్డి, నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోండి

పులివెందుల, జనవరి 6, ప్రభాతవార్త :



వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ రామ గోపాలరెడ్డి ఆదేశించారు. పులివెందుల లోని శ్రీ రంగనాథ స్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లను సోమవారం ఆయన పరిశీలించారు. అనంతరం ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## పేదల పెన్నిధికి మాస్ ప్రతిభ పురస్కారం

తంబళ్లపల్లె జనవరి 6 ప్రభాతవార్త :



గత మూడు దశాబ్దాలుగా తంబళ్లపల్లె నియోజకవర్గం లో ఫోర్డు స్వచ్ఛంద సంస్థలో పనిచేస్తూ బడుగు బలహీన వర్గాల భూమి, భుక్తి, విద్య, ఉపాధి కోసం అలుపెరగని పోరాటం చేసిన ఫోర్డ్ నరసింహులు కు తిరుపతి మాస్ అసోసియేషన్ ఫర్ రూరల్ పూర్ సంస్థ ప్రతిభ పురస్కార్ అవార్డు (సేవా రత్న) అందజేశారు. ఆదివారం తిరుపతి చెర్లోపల్లి లోని మార్స్ జానపద సాహి త్య సాంస్కృతిక కళా సంస్థ అధ్యక్షులు దళవాయి గుర్రప్ప నాయుడు చేతుల మీదుగా ఈ సేవా రత్న అవార్డు నరసింహులు కు అందించి ఘనంగా సత్క రించారు. ఈ సందర్భంగా గుర్రప్ప నాయుడు మాట్లాడుతూ పురాతన సంస్క ృతి సాంప్రదాయాలు , సామాజిక సేవలు, సాంస్క ృతిక కార్యక్రమాలు, డప్పు కళలు పోషణతోపాటు అణగారిన వర్గాలను చైతన్యపరిచి ఎనలేని సేవ చేసినం దుకు అవార్డు నరసింహులు ఇవ్వడం గర్వంగా ఉందని చెప్పారు. అవార్డు గ్రహీత నరసింహులు మాట్లాడుతూ నేను ఈ స్థాయికి ఎదగడానికి ఫోర్డ్ సంస్థ వ్యవస్థాపకులు స్వర్గీయ గోవిందప్ప ప్రోత్సహించగా నేటి సంస్థ డైరెక్టర్ లలి తమ్మ మాకు వెన్నుముకల నిలిచి ముందుకు నడిపిస్తున్నారని కొన ఊపిరి ఉన్నంతవరకు వారి సేవకే అంకితమని కొనియాడారు. నేను చేసిన సేవను గుర్తించి నాకు అవార్డు ఇచ్చిన దళవాయి గుర్రప్ప నాయుడు మరియు సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సుబ్బరామయ్య భార్య భౌతికకాయానికి నివాళులర్పించిన మంత్రి

చిన్నమండెం, జనవరి 6 ప్రభాతవార్త:



మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం చిన్నమండ మండలం, తోటపల్లిలో సుబ్బారామయ్య భార్య మృతి చెందడంతో ఆమె భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సుబ్బరామయ్య కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖ అధికారిపై చర్యలకు జాప్యమేందుకు




ఎడ్యుకేషన్, జనవరి 6 ప్రబాతవార్త:

ఉపాధ్యాయుల వేధింపులతో పాటు కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న కడప జిల్లా విద్యాశాఖ అధికారిపై చర్యలు తీసుకునేందుకు అధికారులు ఎందుకు జంకుతున్నారని అఖిల భారత విద్యార్థి బ్లాక్ (AISB), రేవల్యూషనరి విద్యార్థి సంఘం (RSU), ప్రోగ్రాసివ్ స్టూడెంట్ యూనియన్ (PSU) నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఏఐఎస్‌బి, ఆర్ఎస్‌యూ, పిఎస్‌యూ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారిపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానిక ఎన్.జీ.ఓ కాలనీ లోని ఆర్.జే.డి కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుత. కడప జిల్లా విద్యాశాఖ అధికారిగా మీనాక్షి బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి వివాదాస్పద్ధంగా వ్యవహరిస్తూ ఉపాధ్యాయులను ఇష్టం వచ్చినట్లు అసభ్య పదాజాలంతో దూషిస్తూ, సస్పెండ్ చెద్దనని బెదిరిస్తూ మనసికంగా వేదిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురించేస్తుందన్నారు. ఎస్.ఎస్.ఏ లో అసిస్టెంట్ స్టాటికల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఇలియాస్ ఖాన్‌ని డిఈఓ తిట్టడంతోనే చనిపోయాడు అనే ఆరోపణలపై అధికారులు ఎందుకు విచారణ జరపడంలేదని వారు ప్రశ్నించారు. జిల్లాలో అనుమతులు లేకున్నా ప్రయివేట్ విద్యాసంస్థలు 2025,26 విద్యాసంవత్సరానికి అడ్మిషన్స్ ప్రారంభించారని వాటిపై జిల్లా విద్యాశాఖ అధికారి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు. జిల్లా విద్యాశాఖ అధికారిపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపాక్షములో ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి, ఆర్.ఎస్.యూ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వీధి దీపాలకు మరమ్మత్తులు

పుల్లంపేట: మార్చి 6 (ప్రభాతవార్త)



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పుల్లంపేట పంచాయతీలో వీధిలైట్ల మరమ్మత్తులు కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని ఆ గ్రామపంచాయతీ సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. కొత్త ఎల్ఈడి వీధి దీపాలు చెడిపోయిన వీధి దీపాలకు మరమ్మత్తులు కాకుండా పంచాయతీలో ప్రతి వీధిని తిరిగి పారిశుద్ధ్య కార్యక్రమాలకు కూడా పరిశీలించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇంకా ఎక్కడైనా వీధిదీపాలుగానే పారిశుద్ధ్య పనుల విషయాల్లో గాని ఏదైనా ప్రజలకు సమస్య ఉంటే వెంటనే తనకు తెలియపరచాలని ఆయన పంచాయతీ ప్రజలను కోరారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

మైదుకూరు, జనవరి 06, ప్రభాతవార్త:

మండల సాధారణ సర్వసభ్య సమావేశము నేడు ఉదయం 10:30 గంటలకు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జరుగును ఈ సర్వసభ్య సమావేశానికి మండల సంబంధిత అధికారులు నాయకులు హాజరు కావలసిందిగా ఎంపీడీవో కె.వి.శ్రీధర్ నాయుడు తెలిపారు. మండల సాధారణ సమావేశానికి సంబంధిత అధికారులు నాయకులు తప్పక హాజరు కావాలని కోరారు.

## పెద్దేరు ప్రాజెక్టు అభివృద్ధికి కోటి మంజూరు

తంబళ్లపల్లె జనవరి 6. ప్రభాతవార్త :



నియోజకవర్గానికి ఆయువుపట్టుగా నిలిచిన పెద్దేరు ప్రాజెక్టు కాలువల అభివృద్ధి పనులకు కోటి రూపాయలు మంజూరు అయిందని పనులు శరవేగంగా జరుగుతున్నట్లు పెద్దేరు ప్రాజెక్టు ఆయకట్టు చైర్మన్ కొటాల శివకుమార్ తెలిపారు. సోమవారం ఆయన ప్రాజెక్ట్ ఆయకట్టులోని కుడి కాలువ కొత్తరెడ్డివారిపల్లె వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. కాలవలు పూడికతీత, పిచ్చి మొక్కల తొలగింపు, కాలువ ఇరువైపులా రోడ్లు, మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయడానికి కృషి చేస్తామన్నారు. పెద్దేరు ప్రాజెక్టు మరమ్మతులకు నిధులు మంజూరులో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు నిమ్మల రామానాయుడు, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, తంబళ్లపల్లి ఇంచార్జ్ దాసరపల్లి జయచంద్రారెడ్డి ల కృషి ఫలితమేనని కొనియాడారు. పెద్దేరు ప్రాజెక్టు పూర్తిస్థాయి అభివృద్ధి పనులు, మండలంలోని 10 చెరువుల అభివృద్ధి పనులకు సంబంధిత చెరువు సంఘం చైర్మన్ల నుండి నివేదికలతో నిధుల మంజూరుకు అందరి సహకారంతో కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## అంగన్వాడి పిల్లలు కాదు చిచ్చర పిడుగులు

తంబళ్లపల్లె జనవరి 6 ప్రభాతవార్త :



అంగన్వాడి లోని పిల్లలు కాదు చిచ్చర పిడుగులని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి కొనియాడారు. సోమవారం తంబళ్లపల్లె అంగన్వాడీ సెంటర్లో ఈసీసీ ఈడే కార్యక్రమంలో పాల్గొని చిన్నారులు వచ్చిరాని మాటలతో వారు చేసిన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. అలవోకగా కూరగాయలు, పండ్లు, వస్తువులు, నాయకుల పేర్లు చెప్పడం తో పాటు పాటలు, పద్యాలు ఆలాపన సభికులను ఆకట్టుకున్నాయి. తంబళ్లపల్లె మండలం లోని అంగన్వాడీలు అన్ని రంగాలలో ఆదర్శంగా నిలిచినట్లు ఎంఈఓ త్యాగరాజు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాగవేణి, కార్యదర్శి రామకృష్ణ, సూపర్వైజర్ రాధమ్మ, అంగన్వాడీలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో ఆవరణంలో పారిశుద్ధ్య పనులు.

తంబళ్లపల్లె జనవరి 6 ప్రభాతవార్త :

తంబళ్లపల్లె ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలోని వెలుగు, ఉపాధి హామీ, హౌసింగ్ కార్యాలయం, మరుగుదొడ్ల ప్రాంతం పరిధిలో పిచ్చి మొక్కలు పెరిగి దుర్గందభరితంగా తయారైంది. దీనిపై స్పందించిన మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, మహిళా నాయకురాలు సిద్ధమ్మలు తమ సొంత నిధులతో కార్యాలయావరణంలోని పిచ్చి మొక్కలను జెసిబి తో తొలగించి, చదును చేయించి పరిసరాలు శుభ్రం చేయించారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణం శుభ్రం చేయించిన మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సిద్ధమ్మ లను ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి, ఏపిఎం గంగాధర్, ఏ పీ ఓ అంజనప్ప, హౌసింగ్ ఏఈ సుజాత అధికారులు ప్రశంసించారు.



## నైపుణ్య శిక్షణ ద్వారా
# ఉత్తమమైన ఉపాధి ఫలితాలు రావాలి



రాయచోటి జనవరి 6 ప్రభాతవార్త

జిల్లాలో నైపుణ్య శిక్షణ ద్వారా ఉత్తమమైన ఉపాధి ఫలితాలు వచ్చేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ నందలి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి స్కిల్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో భాగంగా జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి దాసరి నాగార్జున మరియు కమిటీ సభ్యులందరూ జిల్లాలో నైపుణ్య శిక్షణల గురించి వారి వారి అభిప్రాయాలను కలెక్టర్ కు వివరించారు. అలాగే రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా సంకల్ప స్కీం ద్వారా జిల్లాలో చేపట్టాల్సిన నైపుణ్య కార్యక్రమాల గురించి కమిటీ సభ్యులందరికీ వివరించడం జరిగినది. ఈ సందర్భంగా భవిష్యత్తు కార్యక్రమం గురించి కలెక్టర్ ఆధ్వర్యంలో సమావేశంలో చర్చించడం జరిగినది. జిల్లాలో చదువుకున్న నిరుద్యోగ యువతకు జీవనోపాధికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించే విధంగా కార్యక్రమాలను రూపకల్పన చేయాలని జిల్లా నైపుణ్యా అభివృద్ధి అధికారిని మరియు సభ్యులకు కలెక్టర్ సూచించారు. అనంతరం వివిధ అంశాల్లో తగు సూచనలు జారీ చేశారు. సమావేశంలో పిఎం ఇంటర్న్షిప్ కరపత్రమును కలెక్టర్, జేసీలు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్డిఎ, మెప్మా పీడిలు, జెడి అగ్రికల్చర్, ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్, లీడ్ బ్యాంకు మేనేజర్, రాయచోటి మున్సిపల్ కమిషనర్, కమిటీ సభ్యులు, నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు సంక్రాంతి సంబరాలు



రాజంపేట అర్బన్, జనవరి 6 ప్రభాతవార్త

అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో సోమవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి స్వర్ణలత తెలిపారు. విద్యార్థులందరికీ నాట్యం పోటీలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ యొక్క విశిష్టత సంభావన, రంగోలి మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉల్లాసంగా, ఉత్సాహంగా కళాశాల అధ్యాపక బృందంతో కలిసి పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసి సత్కరించారు. కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు కూడా భారత దేశపు సాంప్రదాయ దుస్తులతో కళాశాలకు రావడం విశేషం. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి అనిత, ఏ.సుస్మిత, ఎం.చక్రపాణి పాల్గొన్నారు.

## గుండ్లూరు దేవుని మాన్యం అక్రమాలపై
# ఈనెల 16 లోగా సర్వే పూర్తి
### సబ్ కలెక్టర్ నైదియాదేవి ఆదేశం

రాజంపేట అర్బన్, జనవరి 6 ప్రభాతవార్త

గుండ్లూరు గ్రామ రెవెన్యూ పొలంలో దేవుని మాన్యం భూముల దోపిడి పై రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోం నైదియాదేవి స్పందించారు. వార్త దినపత్రికలో సోమవారం దేవుడి భూములు దోపిడీ శిక్షణ వార్త విలవడంతో గ్రామస్తులు స్పందించారు. సబ్ కలెక్టర్ నైదియాదేవి ని కలిసి వినతిపత్రం అందజేశారు. వార్త దినపత్రికలో వచ్చిన కథనాన్ని సబ్ కలెక్టర్ కు చూపించి వివరించారు. సచివాలయ సర్వేయర్ ప్రశాంత్ ఆక్రమణదారులకు అండగానిలుస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఆ సర్వేయర్ తో తమకు న్యాయం జరగదని స్పష్టం చేశారు. దీంతో స్పందించిన సబ్ కలెక్టర్ ఈనెల 16 లోగా సర్వే పూర్తి చేసి నివేదిక అందజేయాలని రాజంపేట మండల సర్వేయర్ను ఆదేశించారు. సబ్ కలెక్టర్ ను కలిసేందుకు గ్రామ రైతులు వేణుగోపాల్ రెడ్డి, మదన్మోహన్ రెడ్డి తో పాటు 20 మంది వెళ్లారు.



## క్రికెట్ టోర్నమెంటు సభ్యులచే మస్తాన్‌కు సన్మానం

మదనపల్లె, జనవరి 6 ప్రభాతవార్త :




సుకుమార్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంటు సభ్యులు సోమవారం టిడిపి మైనార్టీ సీనియర్ నాయకులు ఎస్.ఎ. మస్తాన్‌ను సన్మానించారు. గత నాలుగు రోజులుగా పట్టణం లోని బిటి కళాశాల మైదానంలో ఎస్ఎంబి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంటు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ టోర్నమెంటుకు ముఖ్య అతిధిగా హాజరనైన ఎస్.ఎ.మస్తాన్‌ను వారు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ టమోటా మండీల అసోసియేషన్ ఆధ్వర్యంలో సుకుమార్ మెమోరియల్ టెన్నీస్‌బాల్ క్రికెట్ టోర్నమెంటు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి టోర్నమెంటులు నిర్వహించడం వల్ల క్రీడాకారులకు శారీరక దృడత్వంతో పాటు, మానిసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎంబి అల్తాఫ్, బావాజన్, టివిఎస్ బాబు, ఎస్ఎంబి వృద్విరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగు ఆకారంలో తీలుచెట్టు

రామసముద్రం, జనవరి 6 ప్రభాతవార్త :



ఏనుగు ఆకారంలో ఓ తీలుచెట్టు ఆకట్టుకొంటోంది. మదనపల్లె-రామసముద్రం మార్గంలో ఈ చెట్టు ఉంది. కానుకచెట్టుకు తీలు చెట్టు అల్లుకోవడంతో ఏనుగు ఆకారంలా కనిపిస్తోంది. తొండం, శరీరభాగాలు, ఏత్తును బట్టి చూస్తే అచ్చం ఏనుగు నిలుచుకొన్నట్లుగా ఉంది. ఈ పొద ఆ మార్గంలో ప్రయాణించేవారి అందరిని ఆకట్టుకొంది.

# కేపీ ఉల్లి రైతులను ఆదుకోవాలి

దువ్వూరు, జనవరి 06, ప్రభాతవార్త:

మండలంలో కేపీ ఉల్లి పంట సాగు చేసి రైతులు ఎక్కువగా నష్టపోయారని వారిని ఆదుకోవాలని మండల సమావేశంలో మూడిళ్ల పల్లె సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి సభ దృష్టికి తీసుకువచ్చారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఉద్యానవన శాఖ అధికారి రామకృష్ణ తమ శాఖ యొక్క నివేదికను చదువుతుండగా మూడిళ్ల పల్లె సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి కేపీ ఉల్లి పంట సాగు చేశామని ఎకరాకు 8బస్తాల దిగుబడి కూడ రావడం లేదని దీంతో పూర్తిగా నష్టపోయామని తెలిపారు. కనీసం కేపీ ఉల్లి పంటలను ఇన్సూరెన్స్ చేసుకునేందుకు అవకాశం లేదన్నారు. ఈ విశయంపై ప్రభుత్వంతో చర్చించి రైతులను ఆదుకోవాలని పేర్కొన్నారు. అలాగే పంచాయతీ రాజ్ శాఖ ఏఈ సుబ్రమణ్యం మాట్లాడుతూ మండలంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 2కోట్లతో 41పనులు చేపట్టామని అందులో 32పనులు పూర్తి అయినట్లు తెలిపారు. గృహనిర్మాణ శాఖ తరపున ఎవరికైనా పక్కా గృహాలు కావాలంటే ఆన్‌లైన్ చేసుకోవాలని ఇప్పటికి 467మంది ఆన్‌లైన్ చేసుకున్నారని, ఇంకా సమయం ఉన్నందున మిగతా వారు కూడ చేసుకోవాలని తెలిపారు. అలాగే వ్యవసాయ శాఖ తరపున ఏవో అమర్‌నాధ్ రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్, రబీ సాగుల్లో రైతులకు ఎటువంటి ఎరువుల కొరత లేదని అనాననరు. ఈ సమావేశంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, తహసీల్దార్ ఇక్బాల్ బాష, ఎంపీడీఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## జన్మనిచ్చిన తల్లిదండ్రులను
# నిరాదరణ చేస్తే ఆస్తి దక్కదు
### (వృద్ధుల సంరక్షణ బాధ్యత బిడ్డలదే, విస్మరిస్తే వారికి ఆస్తి పొందు హక్కు లేదని సుప్రీం కోర్టు స్పష్టీకరణ)

బద్వేలు లీగల్, జనవరి 06 ప్రభాతవార్త :

తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ మొదలగు బాధ్యత తమ సంతానముదేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆడ, మగ అను తేడా లేక స్త్రీ, పురుష సంతానము ఇరువురూ వారి బాధ్యతను విస్మరించినట్లయితే జన్మనిచ్చిన వారి నుండి ఆస్తిని పొందే హక్కు లేదని సుప్రీం కోర్టు సుస్పష్టం చేసింది. ముసలి తనంలో తల్లిదండ్రుల బాగోగులన్నీ చూసుకుంటానని నమ్మబలికి వారి నుండి ఆస్తిని పొందిన కుమారుడు మాట తప్పడంతో ఓ తల్లి న్యాయస్థానాన్ని ఆశ్రయించగా విచారించిన జస్టిస్ సి.టి.రవి కుమార్, జస్టిస్ సంజయ్ కరోల్ ధర్మాసనం ఆ కుమారుడు పొందిన దాన పత్రమును రద్దుచేసి ఆస్తిపై తల్లిదండ్రులకు హక్కులను పునరుద్దరింప చేసింది. ఈ సందర్భంగా ధర్మాసనం కీలకమైన వ్యాఖ్యలు చేస్తూ బిడ్డలచే నిరాదరణకు గురయ్యే తల్లిదండ్రులకు 2007 సంవత్సరంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల్లిదండ్రులు, వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం వీరికి అండగా నిలుస్తుందని వ్యాఖ్యానిస్తూ ఈ చట్ట ప్రకారం ఏర్పాటైన ట్రిబ్యునళ్లు కన్నవారిని పట్టించుకోని సంతానము విషయములో వేగిర విచారణ జరుపుతాయని, ఇలాంటి వివాదాలలో తల్లిదండ్రులు తమ సంతానానికి బదిలీ చేసిన ఆస్తిపై యాజమాన్యపు హక్కులు తిరిగి బాధితులకే దక్కేలా ఆదేశించే అధికారం ఆ ట్రిబ్యునళ్లకు ఉంటుందని ధర్మాసనం సుస్పష్టం చేసింది. తద్వారా వయో భారంతో గల వారికి ఆర్థిక పరమైన భరోసా లభిస్తుందని కూడా పేర్కొనింది. మిగిలిన ఆస్తి కూడా ఇచ్చివేయాలని కోరుతూ వృద్ధ దంపతులైన వారిపై వారి కుమారుడు దాడికి ఉపక్రమిస్తున్నాడంటూ మధ్యప్రదేశ్‌లోని చిత్తార్‌పూర్‌కు చెందిన ఓ మహిళ కోర్టును ఆశ్రయించగా అప్పటికే దాన పత్రము రీత్యా కొంత ఆస్తి ఇచ్చామని, ప్రేమ, ఆప్యాయతలు కనుమరుగైన పరిస్థితుల్లో ఆ దాన పత్రమును రద్దు చేసి ఆస్తిపై తమ హక్కును పునరుద్ధరించాలని ఆ వృద్ధ మహిళ న్యాయస్థానమును వేడుకొనగా విచారణ జరిపిన సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ సదరు దాన పత్రమును రద్దు చేసి ముసలివారైన తల్లిదండ్రులకు ఆస్తి హక్కును పునరుద్దరించారు. హైకోర్టు ఏక సభ్య ధర్మాసనం కూడా ఈ తీర్పును సమర్థించింది. అయితే హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఆ తీర్పును కొట్టివేసి కుమారునికే ఆస్తి దక్కుతుందని పేర్కొనగా బాధిత మహిళ సుప్రీంకోర్టును ఆశ్రయించినంతట వృద్ధ దంపతుల హక్కులను పునరుద్ధరించింది. కుమారుడికి ఇచ్చిన దాన పత్రమును రద్దు చేసి ఫిబ్రవరి నెలాఖరు లోగా వృద్ధ దంపతులకు ఆస్తిని అప్పగించాలని కూడా కుమారుని ఆదేశించింది. కాబట్టి జన్మనిచ్చిన తల్లిదండ్రులను విస్మరించరాదు. తస్మాత్ జాగ్రత్త.

## రీ సర్వేపై అవగాహన ర్యాలీ

దువ్వూరు, జనవరి 06, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఇడమడక గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టుపై సోమవారం తహసీల్దార్ ఇక్బాల్ బాష ఆధ్వర్యంలో అవగాహణ ర్యాలీ నిర్వహించారు. ఈ సంధబ్బంగా గ్రామంలో గ్రామ సభ ఏర్పాటుచేసి రీ సర్వేను గురించి రైతులకు వివరించారు. ప్రస్తుత ప్రభుత్వంలో పైలెట్ ప్రాజెక్టుగా ఇడమడక రెవెన్యూ గ్రామాన్ని ఎంపిక చేశామని ఈ రీసర్వేలో రైతుల యొక్క భూములు కొలతలు వేసి కొత్త నెంబర్లు కేటాయిస్తారని పేర్కొన్నారు. రీ సర్వేకు రైతులందరూ దగ్గర ఉండి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ కరీముల్లా, సర్వేయర్ పద్మావతి, సర్పంచ్ నరసమ్మ, టీడీపీ మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణా రెడ్డి, రమణా పాల్గొన్నారు.




## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్



చిన్నమండెం, జనవరి 6 ప్రభాతవార్త :

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాధర్బర్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం, చిన్నమండెం మండలం, బోరె రెడ్డిగారిపల్లెలోని తమ నివాసంలో మంత్రి ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఏ ఒక్కరు సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుగారి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. దీంతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం "ప్రజాదర్బార్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అన్నమయ్య జిల్లాలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతోందన్నారు. రాబోయే రోజులలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మంత్రి నేడు కుప్పం పర్యటనకు వెళ్లే ముందు ప్రజలు భారీ సంఖ్యలో హాజరు కావడంతో వారి సమస్యలను ఓపికగా వింటూ ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధ్యతల సమస్యలను స్వీకరించి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.


## గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి



చిన్నమండెం, జనవరి 6 ప్రభాతవార్త :

మల్లూరు గ్రామంలో మండలస్థాయి క్రికెట్ టోర్నమెంటును సోమవారం రాష్ట్ర మంత్రి మండిపల్లి మేనల్లుడు టిడిపి యువ నాయకులు మోర్యరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మోర్యరెడ్డి మాట్లాడుతూ క్రికెట్ క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి ఓడినవారు రాబోయే ఆటలలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా చిన్నమండెం మండలంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ పోటీలలో చిన్నమండెం మండలంలోని క్రీడాకారులందరూ పాల్గొని క్రికెట్ పోటీలను విజయవంతం చేయాలన్నారు. క్రికెట్ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 25000, రెండవ బహుమతిగా 15000 క్యాష్ మనీ ఇవ్వడం జరుగుతుందన్నారు.

## కనువిందు చేస్తున్న తామర పుష్పాలు



గుర్రంకొండ, జనవరి 6, ప్రభాతవార్త

జీవకోన అను తామర కుంటలో ఈ అరుదుగా కనిపించే తామర పుష్పాలు కనువిందు చేస్తున్నాయి. ఈ తామర కుంట ఇటు గుర్రంకొండ, అటు కలకడ మండలాల మధ్యన వుంది. అయితే ఈ కుంట ఎటువంటి కరువు వచ్చినా నిత్యం నీళ్ళు వుంటాయని స్థానికులు చెబుతున్నారు. అతి సమీప పరిసర ప్రాంతంలో అక్కదేవతలు, మల్లిఖార్జునస్వామిలు కొలువైవున్నారు. ఈ జీవకోన అటవీ ప్రాంతంలో వుండటంతో అడవి జంతువులు, పాడి ఆవులు, మేకలు, గొర్రెలు ఎండాకాలంలో సైతం సుదూర ప్రాంతాల నుండీ ఇక్కడ నీళ్ళు త్రాగి మూగజీవాలు సేదతీరుతుంటాయి. అటువంటి జీవధార కుంటలో ఈ తామరపుష్పాలు కనువిందు చేస్తూ చూపరులను ఆకట్టుకొంటున్నాయి. ఈ పుష్పాలను చూడడానికి మరియు దేవతల పూజలకు కోసుకొని పోతుంటారు. ఈ తామర పుష్పాలు జనవరి నుండీ మార్చి వరకూ మాత్రమే పూవులు పూస్తాయి. మిగతా కాలంలో పూవు గింజగా మారి వృద్ధి అవుతుంది.

## త్రిపురవరంలో అభివృద్ధి పనులను తనిఖీ చేసిన ఎంపీడీఓ దివిజ సంపతి

ఖాజీపేట, జనవరి 06, ప్రభాతవార్త:

మండల పరిధిలోని త్రిపురవరం గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగమైన సిసి రోడ్డు నిర్మాణాన్ని సోమవారం నాడు ఖాజీపేట ఎంపీడీఓ దివిజ సంపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా గ్రామంలోని బావిని పరిశీలించి బావి యొక్క మరమ్మత్తులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా సిబ్బందిని ఆదేశించారు. అలాగే గ్రామంలో చుట్టూ అడవిలాగ అల్లుకుపోయిన కంపచెట్లని, పిచ్చి మొక్కలను తొలగించేందుకు కూడ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సిబ్బందికి సూచించారు. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు అని గ్రామాభివృద్ధి జరిగినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందని, గ్రామాల ఉన్నతికి అందరూ కలిసికట్టుగా పాటుపడాలని ఎంపీడీఓ దివిజ సంపతి పేర్కొన్నారు.



# అభివృద్ధి సోపానాలు!.... గుంతలు లేని రహదారులు!!...

### అన్నమయ్య జిల్లాలో రూ 14.65కోట్లతో 1444 కిమీ మేర రహదారులలో గుంతలు పూడ్చడానికి నవంబరు 2న శ్రీకారం
### మొదటి విడతలో రూ.5.82 కోట్లతో 494 కిమీలలో గుంతలు లేని రహదారుల పనులు పూర్తి
### రూ.8.36 కోట్లతో 868 కిమీల మేర శరవేగంగా సాగుతున్న రెండో విడతలో చేపట్టిన పనులు





జిల్లాలో రూ.1.52 కోట్లతో 1658 కిమీల మేర రోడ్డుకు ఇరువైపులా ఉన్న జంగిల్ తొలగింపు పనులు మంజూరు. రాష్ట్రంలో రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో వున్న రోడ్లన్నింటినీ వచ్చే సంక్రాంతి నాటికి గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దడానికి రూ. 860 కోట్ల అంచనాతో "గుంతల రహిత రోడ్లు" కీలక కార్యక్రమాన్ని 2024 నవంబరు 2న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రోడ్లపై గుంతలు పూడ్చి, రహదారులను మరమ్మతు చేయడం లక్ష్యం. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లాలో నవంబరు 2న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి లు సంబేపల్లి మండలంలో గుంతల రహిత రోడ్లు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అలాగే జిల్లా నందలి అన్ని నియోజకవర్గాలలో ఆయా ప్రాంత ప్రజా ప్రతినిధులతో గుంతల రహిత రోడ్లు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. జిల్లాలో 1444 కిమీ మేర గుంతలు పూడ్చడానికి రూ 14.65 కోట్ల నిధులు మంజూరు:అన్నమయ్య జిల్లాలో మొత్తం 2,722 కిమీల నిడివిగల రోడ్లు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశాల మేరకు.. రోడ్లు భవనాల శాఖ జిల్లానందలి రహదారులన్నిటినీ పరిశీలించి సుమారు 1444 కిలోమీటర్ల మేర గుంతలు గలిగిన రోడ్లను గుర్తించడమైనది. వీటిని పూడ్చడానికి రూ.14.65కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం రెండు విడతలుగా నిధులు మంజూరు చేసింది. జనవరి 31వ తేదీ లోగా జిల్లాలో చేపట్టిన పనులను పూర్తి చేయడానికి రహదారులు భవనాల శాఖ ప్రణాళికాబద్దంగా కార్యాచరణ చేపట్టడం జరిగింది.

కార్యక్రమంలో చేపట్టే పనులు: రోడ్లపై ఉన్న గుంతలను పూర్తిగా పూడ్చి, రహదారిని సమతలం చేయడం. గుంతలు పూడ్చిన తర్వాత రహదారిపై కొత్త తారు వేయడం.

డ్రైనేజ్ వ్యవస్థ మరమ్మతు: రోడ్ల పక్కన ఉన్న డ్రైనేజ్ వ్యవస్థను మరమ్మతు చేయడం ద్వారా నీరు నిలిచిపోకుండా చూడటం. మొదటి విడతలో గుర్తించిన 60 పనులకు ప్రభుత్వం రూ.5.82 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసింది. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు అనుసరించి గుత్తేదారుల నియమించి సుమారు 494 కిలోమీటర్ల మేర రహదారులలో గుంతలు పూడ్చే పనిని పూర్తి చేయడమైనది. రెండవ విడతలో 836 కిమీల మేర గుంతలు పూడ్చడానికి 63 పనులకు గాను రూ.8.83 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. ఈ పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియను పూర్తి చేసి పనులను ప్రారంభించారు. ఇందులో భాగంగా 2024 నవంబర్ 28వ తేదీన రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మాత్యులు మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి అన్నమయ్య జిల్లా పర్యటన సందర్భంగా గుంతల రహిత రోడ్ల ప్రగతిపై ఆర్ అండ్ బి శాఖ అధికారులతో సమీక్షించి ప్రగతి సాధనకు దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఎప్పటికప్పుడు పనుల పూర్తికి అధికారులతో పర్యవేక్షణ చేశారు. ఈ ఫలితంగా మొదటి విడతలో చేపట్టిన పనులన్నీ పూర్తికాగా రెండో విడతలో చేపట్టిన పనులు కూడా ఈ మాసాంతం నాటికి శరవేగంగా పూర్తి చేసేందుకు అధికారులు శాయశక్తుల కృషి చేస్తున్నారు.

కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యాలు: సురక్షితమైన ప్రయాణం: గుంతల వల్ల కలిగే ప్రమాదాలను తగ్గించి, ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించడం.

ఆర్థిక అభివృద్ధి: మెరుగైన రోడ్ల వల్ల వాణిజ్యం, పరిశ్రమలు వృద్ధి చెంది ఆర్థిక అభివృద్ధికి దోహదపడటం.

పర్యాటక రంగం: మెరుగైన రోడ్ల వల్ల పర్యాటక రంగం ప్రోత్సహించబడి, ఆదాయం పెరగడం.

గ్రామీణ అభివృద్ధి: గ్రామీణ ప్రాంతాలలోని రోడ్లను మరమ్మతు చేయడం ద్వారా గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటం.

కార్యక్రమం యొక్క ప్రభావం: ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని రోడ్ల నాణ్యత గణనీయంగా మెరుగుపడుతోంది. ప్రయాణ సమయం తగ్గి, ప్రమాదాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఏర్పడింది. వాణిజ్యం, పరిశ్రమలు వృద్ధి చెందడంతోపాటు గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు గుంతలు లేని రహదారులు దోహదపడుతున్నాయి. జనవరి 31 నాటికి అన్నమయ్య జిల్లాలో గుంతలు లేని రహదారుల రూపొందించడానికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు. అంతేకాకుండా జిల్లావ్యాప్తంగా 1658 కిలో మీటర్ల మేర రోడ్డు ఇరువైపులా ఉన్న జంగిల్ తొలగించడానికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.1.52 కోట్ల రూపాయలతో చేపట్టిన 36 పనులు పురోగతిలో ఉన్నవి.

రోడ్లు, మౌలిక వసతుల కల్పన కోసం కూటమి ప్రభుత్వం కృషి.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్ అండ్ బి కాంట్రాక్టర్లకు చెల్లించాల్సి వున్న రూ.1061 కోట్ల బిల్లుల బకాయిలు చెల్లించడంతో పాటు రోడ్ల మరమ్మత్తులకు రూ.860 కోట్లు మంజూరు చేయడం ద్వారా ముఖ్యమంత్రి గారు ఆర్అండ్‌బి శాఖ తలెత్తుకునేలా చేశారు. గత ఐదేళ్లలో రోడ్లను నిర్లక్ష్యం చేయడం వల్ల రాష్ట్రంలోని రోడ్లన్నీ అధ్వాన్న రహదారులుగా తయారయ్యాయి. యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు పూర్తి చేసి రెండు నెలల్లో గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దే బాధ్యత రోడ్లు భవనాల శాఖపై పెట్టారు. రోడ్లు నాగరికతకు చిహ్నమని, రోడ్లు బాగుంటేనే పరిశ్రమలు రావడంతో పాటు అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. రాష్ట్రానికి మళ్లీ మంచి రోజులు వచ్చాయి.

రాష్ట్రంలో రోడ్లు, మౌలిక వసతుల కల్పన కోసం కూటమి ప్రభుత్వం బృహత్ ప్రణాళికలు అమలు చేస్తోంది:

రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డిపనులన్నీ నాణ్యతగా పూర్తి చేస్తున్నారుజిల్లాలో మొత్తంగా 1444 కిమీ మేర గుంతలు పూడ్చడానికి 2024 నవంబరు నెలలో శ్రీకారం చుట్టాము. మొదటి విడతలో చేపట్టిన గుంతలు లేని రహదారుల పనులు పూర్తి కావడంతో పాటు రెండో దశలో చేపట్టిన పనులు కూడా ప్రగతిలో ఉన్నవి. ఈ పనులను అధికారులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతున్నది. సకాలంలో పనులను పూర్తి చేయాలని అధికారులు మరియు గుత్తేదారులను ఆదేశించడం జరిగింది.

పనుల నాణ్యతలో ఎక్కడ రాజీపడరాదని సూచించాం:

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిఅభివృద్ధికి చిహ్నాం రహదారులునవంబరు 2న రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గుంతల రహిత రోడ్ల కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. జిల్లాలో రహదారుల భద్రత కోసం గుంతలు పూడ్చడానికి రూ. 14.65కోట్ల నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు. గతంలో రోడ్లు గుంతలు పడి ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఇకనుంచి వాహదారులు రోడ్ల పైన వెళ్లేటప్పుడు ప్రశాంతంగా వెళ్లేందుకు గుంతలు లేని రోడ్లు దోహదపడతాయి. మెరుగైన రోడ్ల వల్ల వాణిజ్యం మరియు పరిశ్రమలు వృద్ధి చెందుతాయి.



